

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 05, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




## రామప్పను దర్శించుకున్న ప్రముఖులు

2లో





## వివక్షల నడుమ సింగరేణి కార్మికుల

# పోరాటం

భూగర్భ గనుల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

ఆరోగ్య భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు

యాజమాన్యం నిర్లక్ష్యం, ప్రభుత్వ వివక్ష ఆరోపణలు

సింగరేణి ఆర్‌జీ వన్, టూ లో సౌకర్యాల కోసం కార్మికుల డిమాండ్లు

2లో

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : సింగరేణి ఆర్‌జీ (వన్) (టూ) ఏరియాల్లో బొగ్గు గని కార్మికులు ఈ వేసవిలో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే కఠినమైన పనిగా పేరుగాంచిన భూగర్భ గనుల్లో పని చేయడం, ఇప్పుడు అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరింత క్లిష్టంగా మారింది. గనుల లోపల గాలి ప్రసరణ సరిగా లేకపోవడం, వేడి పెరుగు తుండటంతో కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గంటల తరబడి భూగర్భంలో పనిచేయాల్సి రావడం వల్ల శరీరంలో నీరసం పెరిగి, శక్తి తగ్గిపోతుంది. అయినప్పటికీ జీవనోపాధి కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వేసవి ప్రభావంతో కార్మికుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది.



## రైతు వేదికా..?
## ప్రైవేటు గోదామా..?

పలిమెలలో అధికారుల నిర్లక్ష్యం..!

అన్నదాతల వేదిక.. ప్రైవేటు వ్యక్తుల అడ్డా...!

లక్షల నిధులు వృథా.. శిథిలావస్థలో రైతు వేదిక..!

రైతు గోడు పట్టని అధికారులు...

సాగు సలహాల చోట సిమెంటు బస్తాల నిల్వ..!

పలిమెల, ప్రభాతవార్త రైతు సంక్షేమమే ధ్యేయంగా, అన్నదాతల ముచ్చట్ల కోసం, సాగు సలహాల కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదిక ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు ఆసరగా మారింది. పలిమెల మండలంలోని రైతు వేదిక తన ఉద్దేశాన్ని పక్కన పెట్టి, ప్రైవేటు వ్యక్తుల సామగ్రికి నిలయంగా మారింది. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



2లో




## బల్దియా బడ్జెట్ రూ.1040.58 కోట్లతో ఆమోదం

ప్రస్తుత పాలకమండలికి చివరి బడ్జెట్..

సజావుగా సాగినా బడ్జెట్ సమావేశం

9లో




### వివక్షల నడుమ
# సింగరేణి కార్మికుల పోరాటం

**భూగర్భ గనుల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

**ఆరోగ్య భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు**

**యాజమాన్యం నిర్లక్ష్యం, ప్రభుత్వ వివక్ష ఆరోపణలు**

**సింగరేణి ఆర్‌జీవన్, టూలో సౌకర్యాల కోసం కార్మికుల డిమాండ్లు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** సింగరేణి ఆర్‌జీ (వన్) (టూ) ఏరియాల్లో బొగ్గు గని కార్మికులు ఈ వేసవిలో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ఇప్పటికే కఠినమైన పనిగా పేరుగాంచిన భూగర్భ గనుల్లో పని చేయడం, ఇప్పుడు అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరింత క్లిష్టంగా మారింది. గనుల లోపల గాలి ప్రసరణ సరిగా లేకపోవడం, వేడి పెరుగు తుండటంతో కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గంటల తరబడి భూగర్భంలో పనిచేయాల్సి రావడం వల్ల శరీరంలో నీరసం పెరిగి, శక్తి తగ్గిపోతుంది. అయినప్పటికీ జీవనోపాధి కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వేసవి ప్రభావంతో కార్మికుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి. గనుల్లో చల్లటి తాగునీటి కొరత, విశ్రాంతి సదుపాయాల లోపం ఈ సమస్యలను మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం కార్మికులను మరింత భయాందోళనలకు గురిచేస్తోంది. కొన్ని సందర్భాల్లో చిన్న అనారోగ్య సమస్యలు కూడా పెద్ద ప్రమాదాలుగా మారే పరిస్థితి ఉంది. ఇక యాజమాన్యం వైఖరిపై కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వేసవి కాలానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, తగిన చర్యలు తీసుకోవడం లేదని కార్మిక సంఘాలు ఆరోపి



స్తున్నాయి. గనుల్లో తగినంత వెంటిలేషన్ ఏర్పాటు చేయకపోవడం, శీతలీకరణ సౌకర్యాలు లేకపోవడం, భద్రతా పరికరాల లోపం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ వైఖరి కూడా కార్మికులకు అనుకూలంగా లేదని నాయకులు విమర్శిస్తున్నారు. వేతనాలు, అలవెన్సులు, ఆరోగ్య భద్రత వంటి అంశాల్లో సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు తమ సమస్యలకు తక్షణ పరిష్కారం కావాలని డిమాండ్ చేస్తున్నారు. గనుల్లో చల్లని గాలి ప్రసరణ మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యాలు పెంచడం, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం వంటి అంశాలను వారు కోరుతున్నారు. అలాగే వైద్య సేవలను బలోపేతం చేయడం, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచడం అవసరమని అంటున్నారు. వేసవి కాలంలో పని గంటలను తగ్గించడం, ప్రత్యేక అలవెన్సులు ప్రకటించడం వంటి చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరుతున్నారు. మొత్తంగా సింగరేణి ఆర్‌జీ వన్ ఏరియాలో కార్మికులు ఒకవైపు ప్రకృతి విపరీతమైన వేడిని, మరోవైపు యాజమాన్యం, ప్రభుత్వ వివక్షను ఎదుర్కొంటూ కష్టపడుతున్నారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే పరిస్థితి మరింత విషమించవచ్చని కార్మిక వర్గం హెచ్చరిస్తోంది.

# పున: ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు

**జిల్లా కేంద్రాలకు చేరుతున్న పుస్తకాలు**

**ప్రతిపాదనల మేరకు పుస్తకాలు సరఫరా**

**యుడైస్ ఆధారంగా పుస్తకాల కేటాయింపు**

**ఉచితంగా అందజేయనున్న పుస్తకాలు**

**ప్రభాతవార్త, మహబుబాబాద్ బ్యూరో :** ఈ విద్యా సంవత్సరం వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు ప్రకటించారు. ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఎస్ ఏ2 పరీక్షలు ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్నాయి. పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14న ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 13న పరీక్షలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వము పాఠ్యపుస్తకాలముద్రణ ప్రారంభించింది. ముద్రించిన పుస్తకాలను ఆయా ప్రింటింగ్ ప్రెస్ ల నుండి జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారు. వేసవి సెలవులు అనంతరం జూన్ 12న పాఠశాలలను పున ప్రారంభించగానే పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాకు ఎన్ని పాఠ్యపుస్తకాలు అవసరము జిల్లా విద్యాశాఖ అధికారుల నుండి ప్రతిపాదనలను స్వీకరించి అందుకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారు. మార్చి 16 నుంచి ప్రింటింగ్ ప్రెస్ ల నుండి జిల్లా కేంద్రాలకు పాఠ్యపుస్తకాలను పంపిస్తున్నారు. మొదటి దశ పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రాలకు చేరుతున్నాయి. రెండు దశల్లో పార్టు 1, పార్ట్ 2 గా విభజించి పుస్తకాలను సరఫరా చేయనున్నారు. సకాలంలో పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేస్తేనే చదువుకు ఆటంకం కలగదు. పాఠ్యాంశాల్లో వెనక పడకుండా ఉండేందుకు పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పుస్తకాలను విద్యార్థుల చేతుల్లో ఉండేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ నెలాఖరు నాటికి పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రాలకు చేరేలా కృషి చేస్తున్నారు. ఆయా పాఠశాలల యు డైస్ ఆధారంగా పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు కేటాయించారు. ఈ నెలాఖరు నాటికి జిల్లా కేంద్రాలకు చేరిన అనంతరం అక్కడ నుంచి మండల కేంద్రాలకు సరఫరా చేస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వము నోటు పుస్తకాలను కూడా ఉచితంగా అందజేస్తుంది. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందజేస్తున్నా




రు. యూనిఫామ్ కు సంబంధించి విద్యార్థుల వివరాలను సేకరించి సమ భావన సంఘాలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతలను అప్పగించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పున ప్రారంభం నాటికి యూనిఫామ్ కూడా అందజేయనున్నారు. జిల్లాల స్థాయిలో విద్యాశాఖ అధికారులు బిజీగా ఉన్నారు. ఒకవైపు పాఠ్య పుస్తకాలు, మరోవై పు యూనిఫామ్ కుట్టించడం, పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కార్యక్రమం తదితర పనుల్లో విద్యాశాఖ అధికారులు బిజీగా ఉన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు ఒకవైపు కొనసాగుతుండగా మరోవైపు జవాబు పత్రాల మూల్యాంకనం కూడా జిల్లా కేంద్రాల్లో ప్రారంభిం చారు. సకాలంలో ఫలితాలను ప్రకటించి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇనిస్టెంట్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా జవాబు పత్రాల మూల్యాంకనం యుద్ధ ప్రాతిపదికపై కొనసాగిస్తున్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తయింది. మరో వారం రోజుల్లో ఫలితాలు ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంటర్ బోర్డు అధికారులు ఫలితాల ప్రకటన పనుల బిజీలో ఉన్నారు. ఏప్రిల్ 10 వరకు ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నప్పటికీ సాధ్యపడుతుందా అనేది వేచి చూడాలి. ఇంటర్ విద్యార్థులకు కూడా పాఠ్యపుస్తకాలను జూనియర్ కాలేజీలు పున ప్రారంభించే నాటికి ఉచితంగా అందజేయనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరగడంతో పాటు హాజరు శాతం కూడా పెరగనుంది. ఏది ఏమైన ఎప్పటికీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసేందుకు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తయారు చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది.

# కొండగట్టు హనుమాన్ జయంతి
## ఆదాయం రూ. కోటి 66,88,320

**మల్యాల /ప్రభాత వార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 1 నుండి3 వరకు జరిగిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రూ, ఒక కోటి 66 లక్షల 88320 ఆదాయం సమకూరినట్లు శనివారం ఆలయ అధికారులు తెలిపారు, ఇందులో కేశఖండనం 22960 టిక్కెట్లు అమ్మకం ద్వారా రూ,11,48000, లడ్డూలు 326484 అమ్మకాల ద్వారా రూ,8162100, పులిహోర ప్రసాదం 77116 అమ్మ కాల ద్వారా రూ,1542320, దీక్షల విరమణ 39775 టికెట్లు అమ్మకాల ద్వారా రూ,3977500, శీఘ్ర దర్శనం 18584 టికెట్ల ద్వారా రూ,1858400 మొత్తం రూ,1,66,88320 అదే వచ్చిందని అధికారులు పేర్కొన్నారు





### రైతు వేదికా..?
# ప్రైవేటు గోదామా...?

**పలిమెలలో అధికారుల నిర్లక్ష్యం..!**

**అన్నదాతల వేదిక.. ప్రైవేటు వ్యక్తుల అడ్డా...!**

**లక్షల నిధులు వృథా.. శిథిలావస్థలో రైతు వేదిక..!**

**రైతు గోడు పట్టని అధికారులు...**

**సాగు సలహాల చోట సిమెంటు బస్తాల నిల్వ..!**

**పలిమెల, ప్రభాతవార్త** రైతు సంక్షేమమే ధ్యేయంగా, అన్నదాతల ముచ్చట్ల కోసం, సాగు సలహాల కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదిక ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు ఆసరగా మారింది. పలిమెల మండలంలోని రైతు వేదిక తన ఉద్దేశాన్ని పక్కన పెట్టి, ప్రైవేటు వ్యక్తుల సామగ్రికి నిలయంగా మారింది. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గోదాముగా మారిన రైతు వేదిక..**

మండలంలోని రైతులకు దిశానిర్దేశం చేయాల్సిన వేదిక, ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల సామగ్రితో నిండిపోయింది. రైతులు సమావేశాలు నిర్వహించుకోవడానికి, వ్యవసాయ అధికారులతో చర్చించడానికి వీలు లేకుండా భవనం మొత్తం సిమెంట్ బస్తాలు, ఇనుప రాడ్లు, ఇతర నిర్మాణ సామాగ్రితో కిక్కిరిసి పోయింది. రైతు వేదికను ప్రైవేటు వ్యక్తులు తమ సొంత ఖిగోదాముఖిగా మార్చుకున్నారని, దీనివల్ల తాము లోపలికి వెళ్లడానికి కూడా వీలు లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శిథిలావస్థలో భవనం.. పట్టించుకోని అధికారులు..**

ఒకవైపు భవనం సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుతుంటే, బాగు చేయాల్సిన అధికారులు కనీసం అటువైపు చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. భవనంలోని కిటికీలు, తలుపులు పాడవుతున్నా పట్టించుకోకపోగా, ప్రైవేటు వ్యక్తులు అడ్డగోలుగా వాడుకుంటున్నా మౌనం వహించడం వెనుక మతలబు ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుల కోసం కట్టిన భవనం మాకు ఉపయోగపడటం లేదు. సాగు పనుల గురించి మాట్లాడుకుందామంటే చోటు లేదు. అధికారులు ప్రైవేటు వ్యక్తులకు కొమ్ముకాస్తున్నట్లు కనిపిస్తోంది.

# రామప్పను దర్శించుకున్న ప్రముఖులు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండలం లోని పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం రామప్ప దేవాలయంను శనివారం పి.సి.సి. ఎఫ్ (వైల్డ్ లైఫ్) చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ డాక్టర్ వినయ్ కుమార్ ।నీళీ, సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ వారిని శాలువాలతో సన్మానించారు. ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. వారి వెంట కాళేశ్వరం సిసి ఏఫ్ ప్రబాకర్, ములుగు డిఎఫ్ వో రాహుల్ కిషన్ జాదవ్, ఎఫ్డి వో సత్యయ్య, ఏఫ్ఆర్వో డోలి శంకర్, డిఆర్వో మధు బాబు, ఎఫ్ బి వో కిషన్, ఉన్నారు. అలాగే శ్రీ మహాకాళేశ్వర దేవస్థాన నాగమతం పీఠాధిపతి నాగ మహర్షి మరియు కెనడా దేశానికి చెందిన హరిదాస్ దేవస్థానాన్ని దర్శించుకున్నారు. గైడ్ తాడబోయిన వెంకటేష్ దేవాలయం యొక్క విశిష్టతను వివరించారు. టూరిస్ట్ పోలీస్ లు అరుణ్ కుమార్, దశరథ్ తథితరులు ఉన్నారు.



### శతాధిక వృద్ధురాలికి నివాళులర్పించిన

# కాంగ్రెస్ నాయకులు

## దాసరి తిరుపతమ్మ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్పు...

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త : ఆకస్మికంగా మృతి చెందిన శతాధిక వృద్ధురాలికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు దాసరి బొర్రయ్య తల్లి దాసరి తిరుపతమ్మ (103) గురువారం సాయంత్రం ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తిరుపతమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు గుర్రాలపాడు మాజీ ఉప సర్పంచ్ నాగండ్ల నాగేశ్వరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కోర్ని సీతరాములు, కళ్లెం శేషి రెడ్డి, భుజంగ రెడ్డి, కొత్తా ఉపేందర్ రెడ్డి,భద్రాచారీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపన్యాస పోటీల్లో ఉప్పరపల్లి విద్యార్థినికి ప్రథమ బహుమతి



చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

డివిజన్ స్థాయి ఉపన్యాస పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహ్మద్ అర్పిన్ ప్రథమ స్థానంలో నిలిచారు. భారతీయ బాష దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస నృత్య పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఉప్పరపల్లి విద్యార్థిని ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచింది. అనంతరం జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఈవో రంగయ్యానాయుడు చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కాగా డివిజన్ స్థాయిలో ప్రథమ బహుమతి రావడం పట్ల పాఠశాల హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిని అర్పిన్‌తో పాటు గైడ్ టీచర్ రమాదేవిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎంవో కట్ల శ్రీనివాస్, ఏఎంవో సుజన్ తేజా, కృష్ణమూర్తి, నాగేశ్వర్‌రావు, నర్సంపేట ఎంఈవో సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న



నెక్కొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

చంద్రుగొండ గ్రామ వాస్తవ్యులు ఎరుకల శ్రీనివాస్ ఏలేంద్రల కుమార్తె చైతన్య శివ వివాహ వేడుక శనివారం జరుగగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గటిక అజయ్ కుమార్, సంగని సూరయ్య, ధోనికేనా సారంగపాణి, గుంటుక సోమన్న, వాగ్య నాయక్, బక్కి రాజమ్మ సాంబయ్య, సంగని రాజు, నాయకులు వడ్డే సురేష్, వార్డు మెంబర్లు బెజ్జం సాయి ప్రసన్న, వడ్డే మహేష్, దొంగరి సతీష్, పసుల లచ్చయ్య, దాసరి సాగర్, బెజ్జం యాకంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మరక్షణ..: సీఐ



నర్మెట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

కరాటేతో యువతులకు ఆత్మరక్షణ కలుగుతుందని సీఐ ముస్కు అబ్బయ్య సూచించారు. నర్మెట మండలకేంద్రంలోని పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలో శనివారం రాణి లక్ష్మీబాయి కరాటే శిక్షణముగింపు కార్యక్రమానికి సీఐ ముస్కు అబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ రోజులలో అమ్మాయిలు ఆత్మరక్షణకొరకు కరాటే నేర్చుకోవాలని, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు కరాటే ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పకుమారి, ట్రైనర్ గజ్జెల్లి రఘుపతి, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నీలం వేణు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లలపట్ల జాగ్రత్తలు పాటించాలి

తరిగొప్పుల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

వరంగల్ సిపి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలకేంద్రంలోని జంగాల కాలనీవద్ద ఉన్న పెద్దచెరువు, గొల్ల కుంట చెరువుల వద్ద సిఐ అబ్బయ్య శనివారం గ్రామస్థులకు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని అవగాహన కల్పించారు. వేసవికాలంలో ఈత పేరుతో పిల్లలు చెరువుల వద్దకు వెళ్లకుండా, ఈత నేర్చుకోవాలని ఉత్సాహంతో ఆలోచించకుండా చెరువులు, కుంటల వద్దకు వెళ్లి పిల్లలు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని, తల్లిదండ్రులు పిల్లలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వేసవిలో ఈతకు వెళ్లే పిల్లలకు ప్రమాదాలు జరగకుండా నివారించుటకై హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి గ్రామస్తులకు జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీదేవి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



నెక్కొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రపల్లిలో ఎస్ఆర్ టెంట్‌హౌజ్ మదార్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, గుండ్రపల్లి సర్పంచ్ బొల్ల యాదలక్ష్మి, శివ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి నాగేంద్రమ్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, గరికపాటి కృష్ణ రావు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, ఎస్‌డీ షఫీక్, మహ్మద్ ఆప్జల్, మహ్మద్ ఇబ్రహీం, గుండ్రపల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పీవి వ్యాక్సినేషన్ చేయించాలి



దుగ్గొండి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

14 సంవత్సరాలు నిండిన బాలికలు హ్యూమన్ ఫాతిలోమా వైరస్(హెచ్‌పీవీ) టీకాలు వేసుకోవాలని డిప్యూటి డీఎఅండ్ హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 14 సంవత్సరాలు నిండి బాలికలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు వ్యాక్సిన్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసుకుంటే క్యాన్సర్ వ్యాది రాకుండా ఉంటుందన్నారు. 15 సంవత్సరాలు దాటకుండా ఉండని బాలికలు వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ వ్యాక్సిన్‌ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందస్తు జాగ్రత్త కోసం తప్పకుండా వేసుకుంటే వ్యాది దరిచేరదన్నారు. అనంతరం పిల్లలకు వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. గర్భాశయ సంబంధిత క్యాన్సర్‌ను రాకుండా బాలికలను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, రాకేష్, భరత్‌కుమార్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్య, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, యూడీసీ మధూకర్, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. చెన్నారావుపేటలోఏర్పాటు చేసిన ఉచిత చెస్టు, ఎక్స్‌రే శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి వారిని అభినందించారు. ప్రస్తుత కాలంలో ప్రజలకు వస్తున్న వ్యాదులతో ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏ మాత్రం అనారోగ్యానికి గురైన ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందాలన్నారు. కాగా ఇట్టి కార్యక్రమం మండలంలోని గురిజాల, సూరిపల్లి, పాపయ్యపేట, అమీనాబాద్ గ్రామాల్లో సైతం ఉంటుందని, పిహెచ్‌సి వైద్యాధికారిని డా.సరోజ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, సిహెచ్‌వో భద్రయ్య, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సూపర్‌వైజర్ రామ్మేల్, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గ్రంధాలయానికి చైర్స్‌ను అందించిన జనతా ట్రస్ట్ మిత్ర బృందం



నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థుల అవసరాల కోరిక మేరకు నర్సంపేట గ్రంధాలయానికి జనతా ట్రస్ట్ మిత్ర బృందం చైర్మన్ డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు చైర్‌లను శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఎలాంటి సదుపాయాలు కావాలన్నా జనతా ట్రస్ట్ తప్పకుండా ఆ విద్యార్థులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు సందీప్, దుంకదువ్వ రంజిత్, తనుగుల అంబేద్కర్, అచ్చ దయాకర్, కొంకిస విఘ్నేష్, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్ర బాబు, రవీంద్ర చారి, బానోత్ రాజేందర్, సామల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి స్నేహితుల చేయూత



నెక్కొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నెక్కొండకు చెందిన ఈదునూరి స్పందన తన కుమారుడు జన్మించిన 15 రోజుల్లోనే అనారోగ్యంతో మృతి చెందడం కుటుంబాన్ని విషాదంలో ముంచింది. ఈ నేపథ్యంలో 2008-09సం. పదవ తరగతికి చెందిన క్లాస్‌మేట్స్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, స్పందన కుమార్తె మొదటి సంతానం అయిన కూతురు దన్విత పేరుతో నేడు నెక్కొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో రూ.30,000 ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ రూపంలో జమ చేసి, ఆమె తల్లి ఇందిరా చేతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డెక్క సాయికుమార్, రామరాపు రాము, ఎండీ సలీమ్, బరిగేలా మహేష్, కనకం రాకేష్, బి శ్వేతా, ప్రియదర్శిని, పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా నీటి సరఫరా కొనసాగించాలి



నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అంతరాయం లేకుండా నీటి సరఫరాను కొనసాగించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మంచి నీటి సరఫరాపై సమీక్ష సమావేశాన్ని డీపీవో కల్పన, ఈఈ పబ్లిక్ హెల్త్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేందర్, ఆర్డీవో ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. నీటి సరఫరా లో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య ఏర్పడితే అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమన్వయంతో అట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులతో విడివిడిగా చర్చించి, సుదీర్ఘంగా సమావేశం నిర్వహించి, అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ సురేందర్, పబ్లిక్ హెల్త్ ఈఈ సుచరణ్, ఆర్డీఓ ఉమారాణి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీలు, మునిసిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## సర్వాయిపేట అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ

పలిమెల, ఏప్రిల్ 4, ప్రభాత వార్త



మండల పరిధిలోని సర్వాయిపేట అంగన్‌వాడీ కేంద్రం1 లో గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మరియు స్థానిక ప్రముఖుల సమక్షంలో లబ్ధిదారులకు బాలామృతం, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, అందులో భాగంగానే ఈ పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభిస్తున్న ఈ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్ ఎం మరియు ఆయా గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పిల్లలకు సరైన సమయంలో టీకాలు వేయించాలని ఈ సందర్భంగా ఏఎన్ఎం మరియు అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

పలిమెల, ఏప్రిల్ 4, ప్రభాత వార్త

ఇటీవల కాటారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సర్వాయిపేట గ్రామానికి చెందిన తిప్పనపల్లి రమేష్ కుటుంబాన్ని శనివారం గ్రామ సర్పంచ్ లంగారి రాజు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ప్రమాదవశాత్తూ ఇంటి యజమానిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి గ్రామం తరపున అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ లంగారి రాజు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బాధిత కుటుంబానికి రూ. 5,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆ కుటుంబానికి భవిష్యత్తులో ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సిరిశెట్టి రాజలింగు, చౌదరి మొండయ్య, లంగారి అర్జయ్య, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, లంగారి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కాటారం, బొప్పారం ఆసుపత్రులలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బొప్పారం ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్ వార్డులు, ఫార్మసీ విభాగాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్, అందుతున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాల పంపిణీ తీరును వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎన్.సి.డి గణాంకాలను మెరుగుపరచాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా 14 సంవత్సరాల లోపు బాలికలందరూ తప్పకుండా హెచ్ పీవి వ్యాక్సిన్ వేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఈ టీకా ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. టీకా తీసుకునే రోజు బాలికలు తప్పనిసరిగా టిఫిన్ లేదా భోజనం చేసి రావాలని, వెంట తల్లిదండ్రులు ఉండాలని సూచించారు. బాలికల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి టీకా వేయించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో వీరస్వామి, వైద్యాధికారిణి డాక్టర్ మోనిక, కాటారం గ్రామ సెక్రటరీ షకీర్ ఖాన్, బొప్పారం సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, సెక్రటరీ దేవేందర్, స్టాఫ్ నర్స్ కృపావరం, కాటారం, బొప్పారం మహిళా హెల్త్ అసిస్టెంట్లు శ్యామల, సుజాత, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గంగారం మోడల్ స్కూల్‌లో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**విద్యార్థులతో ముచ్చటించిన అడిషనల్ కలెక్టర్**

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పనితీరును, విద్యాబోధనను క్షేత్రస్థాయిలో పరిశీలించడమే లక్ష్యంగా ఈ తనిఖీ నిర్వహించారు. పాఠశాలకు చేరుకున్న అడిషనల్ కలెక్టర్ ముందుగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. కొందరు ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు కావడం మరియు సమయపాలన పాటించకపోవడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు విరుద్ధంగా, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లిన విజయలక్ష్మి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న విద్య, మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా..? నాణ్యత ఎలా ఉంది..? అని విద్యార్థులను ఆరా తీశారు. మెనూ అమలులో ఎలాంటి అలసత్వం వహించకూడదని నిర్వాహకులకు స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణ, మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన ఫలితాలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా బోధన సాగించాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఈస్టర్, రన్ ఫర్ జీసస్ వేడుకలు

**సర్వ మానవాళి పాప విమోచన క్రయధనమే యేసు క్రీస్తు సిలువ మరణం, పునరుద్ధరణలు**

**కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు వై. సుందర్ రావు**

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



కాటారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 5 మండలాల్లో పనిచేస్తున్న పాస్టర్లు, క్రైస్తవులు, సంఘ నాయకులు సమైక్యంగా శనివారం ఉదయం 8 గంటలకు రన్ ఫర్ జీసస్ మరియు సిలువ సువార్త యాత్ర శాంతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాటారం మండల సర్పంచ్ పంతకాని సదవలి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహనీయుల ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ జనగామ కరుణాకర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు ప్రపంచ శాంతి కోసం యేసు క్రీస్తు ప్రభువు చూపిన మార్గం అభినందనీయమని, క్రీస్తులో ఉన్న సుగుణాలను జ్ఞాపకం చేసుకొని సంతోషిస్తూ రన్ ఫర్ జీసస్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు వై. సుందర్ రావు మాట్లాడుతూ...ప్రేమ, సహనం, శాంతికి మరో రూపం క్రీస్తని, ఆయన మరణించి సమాధిని గెలిచి తిరిగి లేచిన ద్వారా మానవ జీవితానికి సమాధానం దొరికిందని తెలియజేశారు. ఆయన సర్వ మానవాళి విమోచన క్రయధనముగా తన్ను తాను సిలువకు అప్పగించుకున్నాడు. పాపము లేని పరిశుద్ధుడైన ఆయన బోధలు ఈనాడు మానవాళికి ఆశీర్వాదం, పాపాల నుండి విముక్తి కలిగిస్తాయన్నారు. సమాజంలో తప్పు మార్గాల్లో ఉన్నవారిని మానవత్వ విలువలతో కూడిన జీవితాలు గడపటానికి యేసు బోధలు ఉపయోగపడతాయని, ఆయన ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని, చూపిన శాంతి మార్గాన్ని అందరూ అనుసరించి శాంతి, సమాధానాలతో జీవించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవులు, సంఘ నాయకులందరూ పాల్గొని జయహో జయహో జయహో యేసు లేచెను జయహో యేసే మార్గంయేసే సత్యంయేసే జీవం, పరిగెత్తాలి పరిగెత్తాలి యేసు కోసం పరిగెత్తాలి అనే స్లోగన్‌లతో సందడి చేస్తూ, రాష్ట్ర, దేశ ప్రజల క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. వార్డ్ మెంబర్ రాము, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీమల రాజు, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్ర ప్రసాద్, బీరెల్లి మహేష్, గౌరవ అధ్యక్షులు రవి, వైస్ ప్రెసిడెంట్ రవి దానియేలు, మాజీ కమిటీ అధ్యక్షుడు డేవిడ్ మార్క్, జనరల్ సెక్రటరీ పి. జోషి, జాయింట్ సెక్రటరీ ప్రకాష్ , ట్రెజరర్ బన్సిలాల్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ సామ్యేల్ , పాస్టర్ రూబెన్ , సలహాదారులు తిమోతి, లూకా, ఆయా మండలాల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, సేవకులందరూ పాల్గొన్నారు.

# ఎంజీబీఎస్ లో అంబేద్కర్ జయంతి సన్నాక సమావేశం

**ఏప్రిల్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శనివారం హైదరాబాదులోని టి జి ఆర్ టి సి మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) ప్రాంగణంలో టీజీ ఆర్టీసీ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రో ఖాన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి ఉత్సవాల సన్నహాక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీ ఆర్టీసీ కళాభవన్ లో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు రకాల కమిటీలను వేయడం జరిగింది. ఆయా కమిటీలకు మేనేజ్మెంట్ తరఫున అధికారులు పర్యవేక్షణలో ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం కొరకు వివిధ రకాల కమిటీలు, మరియు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల



భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకొనుటకు అందరికీ ఆమోదయోగ్యమైన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ పర్సనల్ మేనేజర్, రంగారెడ్డి రీజినల్ మేనేజర్, సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్, వర్క్ షాప్ మేనేజర్ ఉప్పల్, సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ ఎం, తదితరుల ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక యాదయ్య , రాష్ట్ర జనరల్ సెక్రటరీ కే కృష్ణ , రాష్ట్ర చైర్మన్ బట్టు రాజయ్య నాయక్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి. బాబు, కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, రాష్ట్ర కమిటీ మెంబర్ బట్టు స్వామి, సికింద్రాబాద్ రీజినల్ ప్రెసిడెంట్ నరేందర్, రంగారెడ్డి రీజినల్ ప్రెసిడెంట్ సూర్య నాయక్, లక్ష్మి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ప్రెసిడెంట్, సెక్రటరీలు ఆనంద్ , నిరంజన్ , ఎస్ రవీందర్ నాయక్ , తాళ్ల కొమురయ్యతదితరులు పాల్గొని టీజీఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో ఏప్రిల్ 14అంబేద్కర్ జయంతి కార్యక్రమంవిజయవంతం కోసం పాటుపడతామని చెప్పడం జరిగింది.

# లెన్స్ కేర్ ఆప్టికల్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**ఏప్రిల్ 04, ప్రబాత వార్త, హన్మకొండ టౌన్**

హనుమకొండ నయీమ్ నగర్ లో లెన్స్ కేర్ ఆప్టికల్స్ షాప్ ను ఎమ్మెల్యే నాయిని శనివారం ప్రారంభోత్సవం చేశారు. సామాన్య ప్రజల కంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజల సౌలభ్యం కోసం గత 10 సంవత్సరాల అనుభవం గల ఆప్తమాలజిస్టులు మరియు ఆప్టికల్ కేర్ లో అనుభవమున్న బోడ రాజునాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన లెన్స్ కేర్ ఆప్టికల్స్ ప్రారంభించుకోవడం చాలా సంతోషదాయకమని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్ లాల్ పాల్గొన్నారు. పేద వర్గాలను దృష్టిలో పెట్టుకొని కంటి సమస్యలు ఎదుర్కొనే పేద ప్రజలందరికీ అత్యంత సరసమైన ధరలకే కంటి అద్దాలను



అందుబాటులో తేవడమే ధ్యేయంగా పనిచేస్తామని, సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్థికంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా లెన్స్ కేర్ యాజమాన్యం ఒక బాధ్యతగా తీసుకొని వివిధ రకాల కంటి అద్దాలను మీ ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉందని బోడ రాజునాయక్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా. జి.రాజునాయక్, 52వ డివిజన్ అధ్యక్షులు తడక సుమన్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధి అశ్విన్ రాథోడ్, నాయక్ కార్ వాష్ యజమాని నరసింహ నాయక్, కార్పొరేటర్ రవి నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజునాయక్, ఇనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ గానిపాక విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి బిక్షపతి నాయక్, విజయ్, డా. వెంకట్, డా. వెంకటేశ్వర్లు, సుమన్, సరస్వతి ఎంటర్ప్రైజెస్ భద్రా నాయక్, రాజునాయక్, నాగరాజు, అశోక్, నవీన్, దేవేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కోల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన కిరణ్



**బచ్చన్నపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

కోల సత్యనారాయణ కుటుంబాన్ని కాంగ్రెస్పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్గౌడ్ పరామర్శించారు. బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామ గీతసామాజిక వర్గ కుటుంబానికి చెందిన కోల సత్యనారాయణ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి కిందపడి మరణించాడు. స్థానిక నాయకులద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్గౌడ్ గ్రామానికివెళ్లి సత్యనారాయణ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కట్కూరు గ్రామసర్పంచ్ బల్ల రవీంద్రనాథ్, వైఎస్ఆర్ నగర్ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్, ఉపసర్పంచ్ దూళిమిట్ట పర్షయ్య, కట్కూరు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, ఉప సర్పంచ్ సంతోష కనకయ్య, వార్డుసభ్యులు చింతల భాస్కర్, సతీష్, ముసిని వెంకటయ్య, ముసిని వేణుగోపాల్, ప్రమోద్దాసు, అరుణ్ గంజి గోపాల్, తాళ్లపల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిని కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ కార్యదర్శి నీ కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండు రోజుల క్రితం మండలంలోని కందిగడ్డ తండా గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ మధు ఆలస్యంగా వస్తున్నాడంటూ అ కారణంగా ఇదే గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి కార్యదర్శిని కొట్టడం జరిగింది అన్నారు. బాధితుడు కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తి కృష్ణ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే రేవూరి

**పరకాల ఏప్రిల్ 4 (ప్రభాతవార్త )**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని



పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం పరకాల రాజుపేట లో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే రేవూరి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ఈ పాఠశాల ద్వారా స్థానిక విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుం దని తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, సమయానికి పూర్తి చేసి 18 నెలలలో అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.అలాగే త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పరకాల ఏప్రిల్ 4 (ప్రభాతవార్త )**

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాల్ కి రూ.2400 లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

## వేసవి కాలానికి ఎలాంటి సమస్యలు లేకుండా సరఫరా..



**దామెర ఏప్రిల్ 4,ప్రభాత వార్త**

శనివారం దామెర మండలంలోని ఓగ్లాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈ గుర్రం రమేష్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగం లో ఎలాంటి సమస్యలు వచ్చినా స్థానిక సిబ్బందికి తెలియజేయాలని విద్యుత్ వినియోగదారులు ఎలాంటి అతుకుల వైర్లని వాడొద్దని, ప్రతి ఒక్కరూ ఎర్తింగ్ చేయించుకోవాలని వినియోగదారులు తప్పనిసరిగా వ్యవసాయానికి కెపాసిటర్లు వాడాలని సూచించారు.అలాగే వన్యప్రాణుల నుంచి పంటను రక్షించడానికి విద్యుత్తును ఉపయోగించరాదని ఇది చట్టరీత్యా నేరం అని తెలియజేశారు. అలాగే గ్రామంలో సమస్యలున్న కరెంట్ పోల్లను సరి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్మెన్లు గిరిబాబు, రవీందర్ ఏఎల్ఎంలు రమేష్ ఆన్ మ్యాన్లు వెంకటేష్ శంకర్, రమేష్,రఘు, వేణు, రజిని కుమార్,సురేష్,ప్రభాకర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ బూత్ కన్వీనర్ల ఎన్నిక.

**నడికూడ,ఏప్రిల్ 04(ప్రభత వార్త ):**

మాజీ చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం కౌకొండ బిఆర్ఎస్ పార్టీ బూతు లెవెల్ కన్వీనర్లను ఎన్నుకోవడం జరిగింది 73 వ బూత్ కన్వీనర్ గా గుబిరే సుధాకర్ రావు, 74 వ బూత్ కన్వీనర్ గా పూరెల్ల భాస్కర్ ను ఎన్నుకో వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ ఉప సర్పంచ్ ముక్కెర రాజు, బిఆర్ఎస్ నడికూడ మండలం అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోర్తాల శంకర్రావు , మండల మాజీ కోఆప్షన్ ఎండి రఫీ , మాజీ ఎంపీటీసీ మేకల సతీష్ , మాజీ సర్పంచ్ మేకల రమేష్ , మాజీ ఉప సర్పంచ్ ముక్కెర సురేష్ , పార్టీ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల నాగరాజు , 3వ వార్డ్ మెంబర్ పేర్వాల శరత్ బాబు ,నాయకులు పసుల శంకర్ , దౌల్తాబాజి చంద్రావు , పాలడుగుల కుమారస్వామి, ముక్కెర శ్రీనివాస్ , చుక్క రాజయ్య , ఓదెల రాజేందర్,




మాడిశెట్టి వీరయ్య,చౌల్ల సౌందరయ్య, చుక్క శంకర్ ,యూత్ ప్రధాన కార్యదర్శి పేర్వాల ,ప్రవీణ్, మోర్తాల మున్నీ, తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన బూత్ కన్వీనర్లు గుబిరే సుధాకర్ రావు పూరెల్ల భాస్కర్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

# జనగణనకు డిజిటల్ శ్రీకారం

## ఇండ్ల గణన సమర్థవంతంగా నిర్వహించాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 4:** జనగణన2027 తొలి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి తో కలిసి తహసీల్దార్లు, డీటీలతో జనగణన, మ్యాపింగ్‌పై సమీక్షించారు.ఇండ్ల గణనను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సాంకేతికత ఆధారంగా చేపట్టాలని, దేశంలో తొలిసారిగా జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 11 నుంచి జూన్ 9 వరకు గణన కొనసాగుతుందని పేర్కొన్నారు.ప్రతి 800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ నియామకం, బ్లాక్‌ల రూపకల్పన, యాప్‌లో సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థంగా పనిచేయాలని సూచించారు.సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, ప్రణాళిక అధికారి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాలకు మెరుగైన అంతర్జాల సేవలు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 4:





జిల్లాలో మారుమూల ప్రాంతాలకు మెరుగైన ఇంటర్నెట్, ఫోన్ నెట్‌వర్క్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశంలో టెలికాం సేవల మెరుగుదలపై సమీక్షించారు. తవ్వకాల సమయంలో అండర్‌గ్రౌండ్ కేబుల్స్ దెబ్బతినకుండా 'కాల్ బిఫోర్ యు డిగ్' యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.టి ఫైబర్, బిఎస్ఎన్ఎల్, ప్రైవేట్ సంస్థల కేబుల్ అనుమతులు వేగంగా పూర్తి చేయాలని, టవర్ల ఏర్పాటుకు అనుమతులు, విద్యుత్ కనెక్షన్లలో జాప్యం తొలగించాలని ఆదేశించారు.మారుమూల ప్రాంతాలకూ నెట్‌వర్క్ విస్తరణ లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, డీఆర్‌డీఓ, టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం

## బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని, లకావత్ నరసింహ నాయక్ మండిపడ్డారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మానవత్వం లేని రాజకీయం: మేడారం జాతరలో పనుల లోపం కారణంగా ఒక పసివాడి కాలు విరిగి అంగవైకల్యం ఏర్పడితే, పుట్టెడు దుఃఖంలో ఉన్న పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని లక్ష్మణ్ బాబు పరామర్శించారు తప్ప రాజకీయంగా వాడుకోవాలని ఉద్దేశం లక్ష్మణ్ బాబు గారికి లేదు ఆ కుటుంబానికి న్యాయం జరగాలని కోరుకున్నారే తప్ప కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేయడం తగదని నరసింహ నాయక్ అన్నారు .ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తే, దానిని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై మతిభ్రమించిన మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుల్లారా లక్ష్మణ్ బాబు చేసే ప్రజా సేవలో కొంచమైనా మీరు చేసి ఉంటే మాట్లాడితే బాగుంటుంది అర్థరహిత విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు మానుకోవాలి. ప్రజల మనిషి లక్ష్మణ్ బాబు జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ లక్ష్మణ్ బాబు ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు. వారి సేవా కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించు కోలేక పోతున్నారని అన్నారు. పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్ లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటనలు, ప్రజల్లో ఆయనకు పెరుగుతున్న ఆదరణ చూసి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుందనే భయం ఆ పార్టీ నాయకుల్లో మొదలైందని ఎద్దేవా చేశారు.అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన 6 గ్యారంటీలపై పై దృష్టి పెట్టకుండా, కేవలం విమర్శల కోసమే విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నరసింహ నాయక్ హెచ్చరించారు.

# రాత్రి వేళల్లో అడ్డగోలుగా బండరాళ్ల రవాణా

## వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు

## ఎమ్మెల్యే స్వగ్రామం నుంచే తరలింపు పై విమర్శలు

**ఆత్మకూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 4:** దుగ్గొండి మండలం కేశపురం గ్రామ పరిధిలోని క్వారీ నుంచి తరలిస్తున్న బండరాళ్ల రవాణా నియమ నిబంధనలు పట్టించుకోకుండా అడ్డగోలుగా కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే స్వగ్రామం నుంచే ఈ రవాణా జరుగుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ బండరాళ్లను ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామం మీదుగా భారీ వాహనాలతో తరలించడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్దిష్ట సమయాల్లో మాత్రమే రవాణా చేయాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పూర్తిగా ఉల్లంఘిస్తూ రాత్రింబవళ్లు ట్రక్కులు సంచరిస్తున్నాయి. రాత్రివేళల్లో ఎదురుగా వచ్చే వాహనాదారులు, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, ఈ భారీ వాహనాల రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇరుకైన రహదారులపై అధిక వేగంతో వెళ్తున్న లారీలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని, ఇప్పటికే పలుమార్లు చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ క్వారీ నిర్వాహకులు సమయపాలన పాటిస్తూ రవాణా నిర్వహించాలని, రాత్రివేళల్లో బండరాళ్ల రవాణాను నిలిపివేయాలని, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# ములుగు వార్త

# గజ్వేల్ లో కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి..

## ఖండించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు



**వెంకటాపురం ప్రభాతవార్త** బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గం కార్యాలయం పై హస్తం అల్లరి మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పరిపాలన కొనసాగు తుంది అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో రెచ్చిపోయి దాడి చేశారని, త్వరలో మూల్యం చెల్లించు కోక తప్పదని హెచ్చరించారు. హస్తం మూకలు కార్యాలయంలోకి చొరబడి కిటికీలు అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర దాగుందన్నారు.ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయం పైన దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా లేనట్టా అని విమర్శించారు. కాంగ్రెస్ కుట్రపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల తరిమికొట్టే రోజులు త్వరలో ఉన్నాయని అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు తిరగబడితే రాష్ట్రం అగ్నిగుండంలాగా మారుతుందని హెచ్చరించారు.

# భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ఏప్రిల్ 04 హన్మకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)** భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల జారీ, తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో భూ సేకరణ ప్రక్రియలో భాగంగా పెగ్ మార్కింగ్ వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కూడా మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన వివిధ సర్టిఫికెట్ల జారీ లో పెండింగ్లో ఉంచవద్దని సూచించారు. అదేవిధంగా జన గణనకు సంబంధించి హౌస్ లిస్టింగ్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడంలో సహాయ సహకారాలను అందించాలని తహసీల్దారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో అందరం కలెక్టర్ రవి,హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

# ప్రజల గడపకు పోలీసు సేవలు

### సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసే సౌకర్యం
### హత్య, అత్యాచారం,దోపిడీ వంటి సీరియస్ నేరాల్లో తక్షణ స్పందన

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** ములుగు జిల్లా ఎస్పీ సుదీర్ కేకన్ యొక్క ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా మరియు పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...వెంకటాపూర్ మండల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు"ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ (On-Site FIR / Doorstep FIR)## విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య, అత్యాచారం, దోపిడీ / చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారని తెలిపారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు,




మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని"ఆన్‌సైట్‌ఎఫ్ ఐ ఆర్ ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని,ములుగు జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎస్సై రాజు తెలిపారు.

## జనగణనలో మహిళా ఉపాధ్యాయులకు డ్యూటీలు కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

### ఎస్ టి యు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 4:** జనగణన( సెన్సస్ )డ్యూటీస్ వివక్ష పూరితంగా మహిళా ఉపాధ్యాయులకు కేటాయించకపోవడం దారుణం అని మంచర్ల టవివీరభద్రం అన్నారు. స్టేట్ టీచర్స్ యూనియన్ ఏటూరు నాగారం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసిల్దార్ కార్యా లయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంచర్ల టవి వీరభద్రం మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా సమానమేనని అది పురుషులైనా, స్త్రీలైనా అని అన్నారు. మహిళలు అనే కారణంగా వారికి సెన్సస్ డ్యూటీలు కేటాయించకపోవడం తీవ్రమైన అంశంగా పరిగణించాలి అని అన్నారు. (సెన్సెస్) జన గణన డ్యూటీలు చేయడానికి ఆసక్తి కలిగి వివరాలు ఇచ్చిన మహిళ ఉపాధ్యాయులకు కూడా విధులు కేటాయించి వారి సేవలను తీసుకోవాలని అన్నారు. వివక్షపూరితంగా మహిళలకు విధులు కేటాయించనీ పక్షంలో ఉపాధ్యాయులంతా మూకుమ్మడిగా (సెన్సస్) జనగణన విధులు బహిష్కరిస్తామని అన్నారు . సీనియార్టీ ప్రకారం ఉపాధ్యా యులకు (సెన్సస్) జనగణన విధులు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అడప రాజేందర్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్నూరి రాంబాబు, జిల్లా అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఎస్ బి నాయుడు, మండల ఉపాధ్యక్షులు సుమన్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ

### గంట వ్యవధిలోనే చేదించిన పోలీసులు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** ద్విచక్ర వాహన బైకు కనిపించ"కుండా పోయిన గంట వ్యవధిలోని ఫిర్యాదు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి సదురు ద్విచక్ర వాహనాన్ని దొరకబట్టి బాధితునికి అప్పగించిన సంఘటన వెంకటా పూర్ మండలంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన అల్లెపు శీను తన ద్విచక్ర వాహనాన్ని మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ లో పార్కు చేసి తన పని ముగించుకొని వచ్చేసరికి తన ద్విచక్ర వాహనం కనిపించకుండా పోయింది. దీంతో బాధితుడు అల్లపు శీను వెంటనే పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి ద్విచక్ర వాహనం కనిపించకుండా పోయిన తర్వాత గంట వ్యవధిలోనే బైకును చాకచక్యంగా గుర్తించి బాధితుడికి అప్పగించారు. దీంతో హెడ్ కానిస్టేబుల్ తిరుపతిని ఎస్సై చల్ల రాజు తో పాటు స్థానికులు అభినందించారు. బాధితుడు అల్లెపు శ్రీను పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చల్వాయి గ్రామంలోఅంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

గోవిందరావుపేట ప్రభాత వార్త



చల్వాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరపడం కోసం ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీ అధ్యక్షులుగా పసులాది ముఖేష్ ని ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులుగా చిలుక బత్తిని లూకాస్, ప్రధాన కార్యదర్శి పసుల సాగర్, సహాయ కార్యదర్శి జన్నారపు రాజలింగం, కార్యదర్శి సామ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా గొర్రెపాటి తరుణ్ ,అదే విధంగా దోమల దేవదానం (విశ్రాంతి ఉద్యోగి ) కొయ్యడ మల్లయ్య (ఎంఈఓ ),జన్నారపు రమేష్ (విలేకర్),జన్నారపు మల్లయ్య (ఆర్మీ) , పడిదాల సాంబయ్య, పంగా రవీందర్, ,చుక్క గట్టయ్య ,కార్యవర్గ సభ్యులు.. బల్లెం కిరణ్, యూల్లోజు రాజు,గంగారపు రాజు,పంగా గణేష్,గజ్జాల రంజిత్,గద్వాల రమేష్,చుక్క శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

## ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:




ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ పురస్కరించుకొని శనివారం జీసస్ సర్వెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ గ్రోమోర్ కంపెనీ నుండి ప్రధాన రహదారిపై మార్కెట్ యార్డ్ వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మ్సుర్ర డేవిడ్ మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో ఏసుక్రీస్తు జన్మించారని అందర్నీ సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సూచించారు .ర్యాలీలో ఏసుప్రభు మానవాళికై ఆయన చేసిన త్యాగంను కొనియాడారు .ఆయన జీవితం మానవాళికి ఆదర్శమని తెలియజేశారు ర్యాలీలో మండల కేంద్రంలోని సహోదరి సహోదరులు క్రైస్తవ అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు మ్సుర్ర డేవిడ్, కార్యదర్శి కే డానియల్, కోశాధికారి సిహెచ్ కొర్నిల్ మండల ఫెలోషిప్ సేవకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా బాటలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

### 63 కెవి ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించిన ఏఈ



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మల్లంపల్లి గ్రామంలోని మంచినీళ్ల పల్లెలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నూతన ట్రాన్స్ఫార్మర్‌ను మల్లంపల్లి ఏఈ వెంకటేష్ ఏర్పాటు చేశారు. ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా, ఓవర్‌లోడ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతంలో 63 కెవి ట్రాన్స్ఫార్మర్‌ను శనివారం విజయవంతంగా చార్జ్ చేశారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వల్ల ఇకపై లో వోల్టేజ్, పవర్ కట్ సమస్యలు తగ్గుముఖం పడతాయని అధికారులు తెలిపారు. సబ్ ఇంజనీర్ శివ, లైన్మెన్ భాషతో పాటు రైతులు గొర్రె కుమార్ మరియు ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

## బొల్లెపల్లి అంగన్వాడిలో అక్షరాభ్యాస కార్యక్రమం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**మండలంలోని బొల్లెపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ బానోత్ సీతారాం నాయక్ చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది .తదుపరి ఏ ఎల్ ఎం సి కమిటీని ఏర్పాటు చేసుకొని దాని గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కమిటీలో సర్పంచ్ వార్డ్ మెంబర్ తంగడి స్రవంతి , వివో లీడర్, కిశోర బాలికలు, ఆశ వర్కర్ ఉన్నారు. అనంతరం సర్పంచ్ సీతారాం మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో టీచర్ కల్పన గర్భిణీలకు, పిల్లలకు అందిస్తున్న సేవ లను ప్రశంసించారు .అదేవిధంగా ప్రతిఒక్కరు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని మరియు పౌష్టికాహార విలువల గురించి వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు గర్భిణీలు ,ఇతరులు పాల్గొన్నారు.

## ఇంద్ర భవనంలా ఇందిరమ్మ ఇండ్లు

**వచ్చేవారం గృహప్రవేశాలు లబ్ధిదారులకు నూతన వస్త్రాలతో కానుకలు**

ధర్మసాగర్ ఏప్రిల్ 4 (ప్రభాతవార్త

)ఇండ్లు లేని నిరుపేదలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లు ముప్పారం గ్రామంలో ఇంద్ర భవనంలా మెరిసిపోతున్నాయి.గ్రామాల్లో నిర్మిస్తున్న 40 గృహాల నిర్మాణాలు దాదాపు పూర్తిదశకు చేరుకున్నాయి. వచ్చే గురు, శనివారాల్లో సామూహిక గృహప్రవేశాలు చేయబోతున్నట్టు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. శనివారం సర్పంచ్ రేణుక గ్రామ కార్యదర్శి సురేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోతి సాంబరాజు గౌడ్ ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్ లతో కలిసి ఇందిర ఇండ్లను పరిశీలించారు. ప్రతి ఇల్లు కొత్త నమూనాలతో కళకళలాడుతుందని, లబ్ధిదారులు పోటీపడి కొత్త హంగులతో ఇళ్లను నిర్మించుకుంటున్నారని సర్పంచ్ రేణుక తెలిపారు.



నూతన గృహప్రవేశాలకు లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారని,వారి కోసం గ్రామపంచాయతీ పక్షాన నూతన వస్త్రాలను బహుకరిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో త్వరలో 60 ఇండ్ల మంజూరుకు ఉత్తర్వులు కూడా వెలువడబోతున్నాయని,నూతన గృహప్రవేశాల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆహ్వానిస్తున్నట్టు సర్పంచ్ రేణుక వివరించారు.

## రన్ ఫర్ జీసస్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

**ఏప్రిల్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం ఎంతగా దోహదపడుతుందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. శనివారం ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ శ్రీ నగరాల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం,



ఆధ్యాత్మికత కలగలిపిన ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యం తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు

# బాబోయ్ దోమలు

**నెలకోసారి కూడా శుభ్రం చేయని వైనం**

**దోమల నిలయాలు మారిన డ్రైనేజీ కాలువలు**

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

( పరకాల ప్రభాతవార్త )

పరకాల పట్టణంలో మురుగు నీటి కాలువల నిర్వహణ అత్యంతం దారుణంగా ఉంది . కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి, ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోతున్నది. కొన్నిచోట్ల కనీసం నెలకు ఒకసారి కూడా కాలువల్లో పూడిక తీయడంలేదు. దీంతో దోమల వృద్ధి కేంద్రాలుగా మారాయి. చీకటిపడితే చాలు ప్రజలపై స్వైరవిహారం చేస్తున్నాయి. పట్టణంలో ప్రధాన రహదారుల నుంచి చిన్నపాటి వీధుల వరకు, ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అన్న తేడా లేకుండా అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొంది.పరకాల పట్టణంలో సుమారు అరలక్ష మందికిపైగా జనం నివసిస్తున్నారు. పట్టణంలో 12 వేలకుపైగా నివాస గృహాలు వున్నాయి. పురపాలక సంఘం పారిశుద్ధ్య విభాగంలో సిబ్బంది కొరత కారణంగా పారిశుధ్య పనులను పూర్తిస్థాయిలో నిర్వహించడంలేదు. వీధుల్లో చెత్తాచెదారాన్ని రోజూ తొలగిస్తు న్నప్పటికీ, మురుగునీటి కాలువలను శుభ్రం



చేయడంలేదు. ఓపెన్ కాలువలు కావడంతో చెత్తాచె దారం.. ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పేరుకుపోతున్నాయి. పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా వారానికి ఒక రోజు కూడా డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం సర్వసాధారణంగా మారింది. ఈ కారణాల వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పోనీ దోమల నియంత్రణకు మందులు ఏమైనా పిచికారీ చేస్తారా అంటే.. అదీ మొక్కుబడి తంతే! దీంతో దోమల కాటు నుంచి ప్రజలే తమను తాము కాపాడుకోవాల్సి వస్తున్నది. ప్రతి ఇంటిలో ఏదో ఒక పరికరం (ఆల్అవుట్ వగైరా) వుండాల్సిందే. లేకపోతే దోమలకాటుకు గురై జ్వరాలబారిన పడక తప్పదు

## పోషకాహార భద్రత కోసమే తొలిముద్ద

**పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త )**

రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల పౌష్టికాహార లోపాన్ని రూపుమాపే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక పథకానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాఫర్ రిజ్వీ ఒక ప్రకటనలో తెలిపారు. ఖీతొలిముద్దఖీ పేరుతో అల్పాహార పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ పథకం కింద అంగన్వాడీ చిన్నారులకు ప్రతిరోజూ ఉదయం ఉప్మా, కిచిడీ వంటి రెడీటు కుక్ మిక్స్ తో కూడిన అల్పాహారం అందిస్తారన్నారు.దేశంలో ఆహార భద్రత ఉందని, కానీ అందరికీ పౌష్టికాహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కడుపు నిండటమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలు అందడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. బిడ్డ, తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచే పౌష్టికాహారం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు



తీసుకుంటోందని తెలిపారు. ఆరేళ్ల లోపు పిల్లలకు సమతులాహారం అందితేనే వారి మానసిక ఎదుగుదల సక్రమంగా ఉంటుందని, ఈ లోపం కారణంగానే అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. అందుకే చిన్నారులను సొంత బిడ్డల్లా భావించి, వారికి పౌష్టికాహారం అందించాలనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తొలిముద్ద పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఖీతొలిముద్దఖీ పథకం విజయవంతం కావడంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర అని తెలిపారు. చిన్నారులను సొంత బిడ్డల్లా భావించి, వారికి అంగన్వాడీ టీచర్లు పౌష్టికాహారం అందిస్తారని పేర్కొన్నారు.

## పరకాలలో అట్టహాసంగా రన్ ఫర్ జీసస్

**పరకాల ఏప్రిల్ 4 (ప్రభాత వార్త )**

యేసు పునరుత్థానుడయ్యాడు.. రండి చూద్దాం.. పరుగెత్తి.. ఎలుగెత్తి చాటుదాం.. అంటూ క్రైస్తవ సోదరులు శనివారం పరకాల పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ముప్పైమూడున్నర ఏండ్లు జీవించి శుభ శుక్రవారం నాడు సిలువలో మరణించిన ఏసు.. మరణాన్ని జయించి మూడో రోజు ఆదివారం తెల్లవారుజామున లేచి తనను ప్రేమించిన వారికి, తన శిష్యులకు కనిపించి వారితో మాట్లాడారని చెబుతుంటారు.అయితే జీసస్ సమాధిని గెలిచి బయటకు వచ్చాడని, ఒకరికి ఒకరు చెప్పుకోవడానికి క్రైస్తవులు సంప్రదాయం ప్రకారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో అన్ని చర్చిల క్రైస్తవులు సమైక్యంగా కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ఆరోగ్యానికి వ్యాయామం, వాకింగ్ ఎంతో ముఖ్యమన్నారు. మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారనీ, అందరినీ సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని సూచించారు.మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరిని సమా నంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణామయుడన్నారు.ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కమిటీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్,11 వ వార్డు కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్, పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్ఎల్ దేవదాస్, సెక్రటరీ శ్యాంపాల్, అడ్వైజర్లు సాల్మన్, మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, డేవిడ్ పాల్ , ఆర్.ఎస్ పాల్, సత్యం పాస్టర్, మహేందర్ పాస్టర్, కార్నేల్, కోటేశ్వర్, సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చ్ ఫాదర్ రెవరెండ్. సుధాకర్, మిషనరీ ఇంచార్జ్ రెవరెండ్. ప్రతీష్ బాబు , జయరాజు, ఎలిషా, మనోహర్ పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.




## జబర్దస్త్‌కు ఎంపికైన రాములపల్లి యువకుడు

**.సూపర్ సురవ్వతో సోషల్ మీడియా స్టార్ అయిన బిత్తిరి రాజు కృషికి ఫలితం..**

**కమలాపూర్: ప్రభాతవార్త.**



కమలాపూర్ మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆడెపు రాజు (బిత్తిరి రాజు క్రియేషన్స్) ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ కు ఎంపిక కావడం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. ఆడెపు రాజు, సంపత్ – రాణి దంపతుల కుమారుడు.మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాజు, ఎం.ఏ ఇంగ్లీష్ విద్యను పూర్తిచేసి సినిమాలపై ఉన్న ఆసక్తితో వినోద రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం ప్రారంభించాడు. 2020 కరోనా సమయంలో బిత్తిరి రాజు క్రియేషన్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి తనలోని నటన, కామెడీ ప్రతిభను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పరిచయం చేశాడు.సినిమాలపై ఉన్న మక్కువతో తనదైన శైలిలో పలు షార్ట్ ఫిలిమ్స్ రూపొందిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా 70 ఏళ్ల వయస్సు ఉన్న తన నాయనమ్మ సూపర్ సురవ్వ తో కలిసి చేసిన వీడియోలు సోషల్ మీడియాలో విశేష ఆదరణ పొందాయి. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలలో మిలియన్ల వ్యూస్ సంపాదించి, లక్షలాది అభిమానులను సంపాదించుకున్న రాజు, కామెడీయన్ కావాలన్న లక్ష్యంతో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు.ఏడేళ్లపాటు కష్టపడి తన ప్రతిభను నిరూపించుకున్న అనంతరం ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ కు ఎంపిక కావడం అతని కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా రాజు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ యువతకు ఆడెపు రాజు ఆదర్శంగా నిలుస్తున్నాడని గ్రామ పెద్దలు పేర్కొన్నారు

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి.

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 4**

ఏప్రిల్ మాసంలో నేడే మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి,గొప్ప సంఘసంస్కర్త మాత్మ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 11న జయంతి,భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఏప్రిల్ 14న జయంతి పుట్టిన ఏప్రిల్ మహనీయుల మాసంగా పరిగణిద్దాం.నెలరోజులపాటు వారి జయంతి ఉత్సవాలను నిర్వహించుకుందాం వారి త్యాగాలను స్మరించుకొని వారి ఆశయ సాధనలో భాగస్వాములు అవుదామని రాయపర్తి మండలం అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, నిర్వహణ కమిటీ చైర్మన్ దళిత రత్న అయిత మల్లేష్ పిలుపునిచ్చారు.

## ధర్మసాగర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ధర్మసాగర్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)**

:ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీపై డ్రోన్స్, బేలర్స్ వంటి ఆధునిక వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ధర్మసాగర్ మండలానికి చెందిన 13 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు మొత్తం రూ.13,01,058 విలువగల చెక్కులను అందజేశారు. అదేవిధంగా 43 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.14,35,000 విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర కింద మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2400 నిర్ణయించిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ తహసీల్దార్ జి. సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, సీఈవో రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి రాజేష్, మండలంలోని సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పారాక్వాట్ వద్దు నానో యూరియా ముద్దు

## ఏరువాక సాగుబడిలో గీసుగొండ ఏఓ పిలుపు

**గీసుగొండ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

గీసుగొండ మండలం నంద నాయక్ తండ గ్రామపంచాయతీ లో ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏరువాక సాగుబడి కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్య వీరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, ఏప్రిల్ 1 నుండి రాష్ట్ర ప్రభుత్వం" పారాక్వాట్ కలుపు మందు"ను 60 రోజులపాటు నిషేదించిందని రైతులు దాన్ని వాడోద్దు అన్నారు.అత్యంత విషపూరితమైన పారాక్వాట్ కలుపు మందు వాడకం వల్ల మానవ ఊపిరితిత్తులు , కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కొద్ది మోతాదులో మానవ శరీరంలోకి చేరినా అది



ప్రాణాంతకమవుతుందని, తక్కువ ధరకు అందుబాటులో ఉండడం వల్ల మనుషులు కూడా ఈ మందు తాగి చాలామంది చనిపోయారని, పైగా ఇది భూమిలోకి చేరి మొక్కలకు మేలుచేసే సూక్ష్మ జీవులను చంపివేయడమే కాక భూగర్భ జలాలను కలుషితం చేస్తుందన్నారు.అదే కాక గుళికల రూపంలో ఉన్న యూరియా 45 కిలోల బస్తాకు బదులు ఒక ఎకరాకు సరిపోయే నానో యూరియా 500 మిల్లీలీటర్ల బాటిల్ ను వాడాలని సూచించారు. 500 మి.లీ. నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాకు సమానమని, ఇది రవాణా ఖర్చులను కూడా తగ్గిస్తుందని అదికాక ఆకుల ద్వారా నేరుగా మొక్కకు అంది అధిక దిగుబడిని ఇస్తుందని వివరించారు. ఇది పర్యావరణ హితమైనదని, భూగర్భ జలాలను కలుషితం చేయదని పేర్కొన్నారు. రైతులు ఈ ఎండాకాలంలో భూసార పరీక్షలు చేయించుకొని వాటికి తగిన మందులు వాడి పెట్టుబడులు తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇరిగేషన్ ఏఈ నిశాంత్ మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై స్పందించారు. చెరువులు, కాలువల ద్వారా నీటిపారుదల విషయంలో రైతుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వనాధపురం క్లస్టర్ తినివీ రజిని, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఆర్ట్స్ కళాశాలలో ప్రజాపాలనలో పరిశుభ్రత కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**




కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంకోసం ప్రతీఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ప్రజా బాట క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన

**వర్ధన్నపేట/ఏప్రిల్ 04 ప్రభాత వార్త**




ప్రజల విద్యుత్ సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. శనివారం పట్టణంలోని 3వ వార్డులో ఏఈ తరుణ్ ఇతర అధికారులతో కలిసి వార్డులోని వీధుల్లో పర్యటించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల స్థితిగతులను పరిశీలించారు. అనంతరం 3వ వార్డు కౌన్సిలర్ గుజ్జ వీరన్న మాట్లాడుతూ వార్డులో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని ప్రధానంగా కాలనీల్లో ఎదురవుతున్న లో వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆయన సూచించారు. విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రంలోని కొత్తపల్లి మార్కెట్ యార్డు, భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవేడు గ్రామంలో మార్క్ఫెడ్ సౌజన్యంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని పంటను విక్రయించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధరగా రూపాయలు 2400 చెల్లిస్తూ రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని మార్కెట్ యార్డులో తార్పాలింగ్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ .కిష్టయ్య గారు, స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## హెల్త్ వీక్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం

**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న ఆరోగ్య వారోత్సవాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న హెల్త్ వీక్ కార్యక్రమంపై వైద్య, విద్యా, సంక్షేమ శాఖలు, ఫుడ్ సేఫ్టీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించబడే ఆరోగ్య కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య సేవలు సులభంగా అందుబాటులోకి రావడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ ఆరోగ్య వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వైద్య శాఖతో పాటు విద్యా, సంక్షేమ శాఖలు, పంచాయతి రాజ్ శాఖలు సమన్వయంతో ఆరోగ్య వారాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మండల మరియు గ్రామ స్థాయిలో కూడా ఈ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా చేయాలని స్పష్టంచేశారు. 6వతేది ఉదయం ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే తో కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆ రోజు ఉదయం 6.30 గంటలకు ఈట్ రైట్ వాక్ నిర్వహించబడుతుందని తెలిపారు. వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆరోగ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి డా కుమారస్వామి, డిపిఓ శ్రీలత, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వరరావు, ప్రధాన ఆసుపత్రి ఉప పర్యవేక్షకులు డా వెంకటరత్నం, ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవెంట్‌తో కొత్త ఆవిష్కరణలు వెలుగులోకివస్తాయి

### - కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈనెల 17 నుండి 19 తేదీలలో నిర్వహించనున్న "అయితేరా 2026" ఈవెంట్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేయు ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ "అయితేరా 2026" వంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ ఈ ఈవెంట్ ద్వారా కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక డాక్టర్ సుమలత డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ డాక్టర్ మహేందర్ బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాప్రమాణాల పెంపుపై ప్రత్యేకదృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాఠశాలలో విద్యాప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లాలోని లింగాలఘనపురం మండలంలోని బండ్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న మౌళిక వసతులు, బోధనవిధానం, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజనపథకం సక్రమంగా అమలవుతుందో లేదో పర్యవేక్షించారు. మెనూప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఎస్‌ఓను అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనశాలను



పరిశీలించి ఆహారం నాణ్యత వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రధానంగా గుడ్లనాణ్యతను పరీక్షించి, వంటసామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీచేసి, గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ప్రతీతరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు బోధన చేశారు. గణితంపై నిశితంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభ విధానాల ద్వారా కలెక్టర్ బోధించారు. అలాగే విద్యార్థులలో పాఠ్యాంశాలపై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. ముఖ్యంగా గణితం వంటి విషయాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, బోర్డు మీద ఉదాహరణలతో బోధించాలన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా కలెక్టర్ మాట్లాడి, పాఠ్యాంశాలను చదివించి, అందులోని ప్రశ్నలు అడుగుతూ, వారి బోధన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ మేరకు చదువుపై ఆసక్తి పెంచుకునేలా ప్రోత్సహించారు. అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, రాబోయే పరీక్షలపై ఇప్పటివరకు చదివిన పాఠాలను మళ్లీ మళ్లీ పునశ్చరణ చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో సరైన ఆహారం తీసుకోవాలని, కంటినిండా నిద్ర పోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ పరిశీలనలో ఎస్‌ఓ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకంచ పాఠశాలలో ఘనంగా మాక్‌పార్లమెంట్

జనగామ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంపొందిచేందుకు మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు కనకయ్య అన్నారు. జిల్లాకేంద్రంలోని ధర్మకంచ పీఎంశ్రీ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో కనకయ్య మాట్లాడుతూ కార్యక్రమంలో విద్యార్థులు సభాపతి, ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, సభ్యులుగా పాత్రలు పోషిస్తూ పార్లమెంట్ సమావేశం జరిగే విధానాన్ని అద్భుతంగా ప్రదర్శించారన్నారు. సభలో ప్రశ్నోత్తరాల సమయం, చర్చలు, బిల్లుల ప్రవేశపెట్టడం వంటి అంశాలను విద్యార్థులు



చక్కగా నిర్వహించారని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థపై తమ అవగాహనను ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ నైపుణ్యం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు విజయ్, ఉమాదేవి మాట్లాడుతూ మాక్‌పార్లమెంట్ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగకరమన్నారు. విద్యార్థులు సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతిగా షణ్ముఖ ప్రియ, ప్రధానమంత్రిగా మల్లికార్జున్, స్పీకర్‌గా మధుప్రియ, ప్రతిపక్ష నాయకులుగా సిద్ర తబస్సుమ్‌తో పాటు పలువురు విద్యార్థులు మంత్రులుగా, పార్లమెంట్ సభ్యులుగా పాల్గొని విజయవంతం చేశారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు భూపతి, చంద్రశేఖర్ రావు, చంద్రకళ, రత్నాకర్, తహెరా మసూద్ లింగం, శేషుకుమార్, లక్ష్మీ, నిర్మల, ఆంజనేయులు, సతీష్, సృజన, ఉమాదేవి, మంగ, మహేందర్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులు-ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

## - అక్రమ సిలిండర్ల పట్టివేత
## - 15మందిపై ఈసీయాక్టు కింద కేసునమోదు

కొడకండ్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రంలోని పలువ్యాపార సంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న గ్యాస్‌సిలిండర్లపై అధికారులు శనివారం మెరుపుదాడులు నిర్వహించి అక్రమ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి లక్ష్మణ్‌నాయక్ స్థానిక ఎస్సై సి.హెచ్.రాజుతో కలిసి సంయుక్తంగా హోటళ్లు, చికెన్ సెంటర్లు, బేకరీలలో తనిఖీలు చేపట్టారు. వ్యాపార అవసరాలకోసం కమర్షియల్



సిలిండర్లకు బదులుగా గృహఅవసరాలకు కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో భాగంగా మొత్తం 20డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 15మంది వ్యాపార యజమానులపై పోలీస్‌స్టేషన్‌లో ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు మాట్లాడుతూ గృహవినియోగ సిలిండర్లను వ్యాపారాలకు వాడటం చట్టరీత్యానేరమని హెచ్చరించారు. సబ్సిడీ సిలిండర్లను దుర్వినియోగంచేసే వారిపై, బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, తనిఖీలు ఇలాగే కొనసాగుతాయని హెచ్చరించారు. అక్రమంగా గ్యాస్ సిలిండర్లను అమ్ముకునే, కొనుక్కునే వారిపై చట్టపరంగా కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారితో పాటు ఈ దాడులలో ఏఎస్ఐ రమేష్ గౌడ్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## నరసింగాపురంలో సీసీరోడ్డుకు శంకుస్థాపన

కొడకండ్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

నరసింగాపురం గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ గోపాలదాసు లలిత వెంకటయ్య సీసీరోడ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, ఉపసర్పంచ్ కప్పల రంగయ్యలతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామగ్రామాన వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ గ్రామాన్ని సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రోడ్లు, మౌళికవసతులు, సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామప్రజలకు సౌకర్యవంతమైన రవాణాకోసం సీసీరోడ్ల నిర్మాణం ఎంతో ఉపయోగకర మని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్



వలభోజురమేష్, మసురం రవీందర్, మండల యువజన అధ్యక్షులు యాకేష్ యాదవ్, అందె యాకయ్య, బిక్షపతి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## చెవిలోపూలతో నిరసన



జనగామ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నటువంటి ఏకశిల ఎలైట్ జూనియర్ కళాశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవలని కోరుతూ టీజీవీపీ ఆధ్వర్యంలో శనివారం నెహ్రూపార్కువద్ద చెవిలోపూలతో నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా టీజీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల సురేష్, జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్ మాట్లాడుతూ స్థానిక జనగామలో నూతనంగా నిర్వహిస్తున్నటువంటి ఏకశిలా ఎలైట్ జూనియర్ కళాశాలకు పూర్తిస్థాయి అనుమతులు రాకముందే విద్యార్థుల తల్లిదండ్రులతో అడ్మిషన్లు తీసుకుంటూ అడ్మిషన్ల పేరుతో వేలరూపాయలు డబ్బు వసూలు చేస్తున్నారని, కొంతమందిని ఏజెంట్లుగా ఏర్పాటుచేసి ఇండ్లలోకివెళ్లి మరీ విద్యార్థులను తమ కళాశాలలో జాయిన్ కావాలంటూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. ఇది పూర్తిగా విద్యాహక్కు చట్టానికి విరుద్ధమని, ఇకనైనా తమ వైఖరి మార్చుకోవాలని లేకుంటే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల సురేష్, జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, అజయ్, నరేష్, కార్తీక్, శంకర్, విజయ్‌చందు, సాయికిరణ్, బన్నీ, బాలశివుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత

బచ్చన్నపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :




అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ ఎస్‌కె.హమీద్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. శనివారం తెల్లవారుజామున వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు ఈ బియ్యాన్ని పట్టుకున్నారు. యాదాద్రి జిల్లా రాజపేట మండలం పుట్టగుడాగ్రామానికి చెందిన మాలోత్ చంటి జనగామ జిల్లా జఫర్గడ్ మండలం చుట్టుపక్కల గ్రామాలలో కొనుగోలుచేసిన బియ్యాన్ని అశోక లేలాండ్ వాహనంలో గజ్వేల్ తరలిస్తున్నట్లు సమాచారం. పట్టుకున్న బియ్యం 30క్వింటల్ ఉందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాకేష్, రామన్న, విజయ్, తిరుపతి రెడ్డి, వినయ్, పాల్గొన్నారు.

## ఘనంగా రన్‌ఫర్ జీసస్ ర్యాలీ

తరిగొప్పుల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలకేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి తల్లి సంఘముఆధ్వర్యంలో ఏసుక్రీస్తు మరణించి తిరిగి లేచినరోజు సందర్భంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ శనివారం నిర్వహించారు. సంఘకాపరి రెవ డాక్టర్ సామ్యూల్ కరుణాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శాంతిని నింపిన గొప్పమహనీయుడు యేసుప్రభువు అని, ప్రపంచశాంతికి దూతగావచ్చి పాపులకొరకు మరణించి తిరిగి లేచిన ఈదినమున యేసును కొనియాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు దామెర తామస్, దామెర మైఖేల్, యాటెల్లి ఏసుదాస్, చింతల ప్రభాకర్, సెక్రెటరీ ఖాతా అజయ్‌కుమార్, యూత్ సభ్యులు, స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యాలి

**-నెక్కొండలో మక్కజొన్న రైతుల ఆవేదన**

**-వర్షాల భయం, ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం**

నెక్కొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలో మక్కజొన్న పంట సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మంచి దిగుబడి వచ్చినప్పటికీ, రైతులకు సరైన ధర లభించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందకుండా, ప్రైవేట్ వ్యాపారుల చేతుల్లో మార్కెట్ పూర్తిగా వెళ్లిపోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మార్చి నెల నుంచే మక్కా జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం రైతులు ఎదురు చూస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు





ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా తక్కువ ధరకు మక్కా జొన్న కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కష్టపడి పండించిన పంటకు సరైన ధర దక్కకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటకు న్యాయం జరగకపోవడంతో చాలా మంది రైతులు ఆందోళనలో ఉన్నారు. ఇక వర్షాల భయం రైతులను మరింత కలవరపెడుతోంది. మార్కెట్‌లో వేల క్వింటాళ్ల మక్కా జొన్నను నిల్వ ఉంచి రైతులు కాపలా కాస్తూ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడైనా వర్షాలు కురిస్తే పంట తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సరైన గోదాములు, రక్షణ చర్యలు లేకపోవడంతో రైతులు రాత్రింబవళ్లు పంట వద్దే కాపలా కాస్తున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన సమయంలో ఆలస్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది అని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మార్కెట్‌లో ప్రైవేట్ వ్యక్తులే ఆధిపత్యం చెలాయిస్తున్న పరిస్థితి నెలకొనడంతో, రైతులకు రక్షణ లేకుండా పోయిందని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నెక్కొండలో మక్కా జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, మద్దతు ధరకు కొనుగోలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నర్సంపేటలో స్కానింగ్ సెంటర్ల తనిఖీ..!

నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని పలు ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు.వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో జనని నర్సింగ్ హోం , కరుణ శ్రీ, వేద స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు చేసినట్లు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో డా.ప్రకాష్ తెలిపారు. ఆస్పత్రి రికార్డ్స్, రిజిస్టర్స్ పరిశీలించినట్లు తెలిపారు.

**నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు: డిప్యూటీ డీ.ఎంఅండ్‌హెచ్ఓ**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ లేకుండా వివిధ రకాల సేవలు అందిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మధ్య ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరుగుతున్నట్లు, బృణహత్యలు చేస్తున్నట్లు పత్రికలలో ప్రచారం జరుగుతున్న సంగతినీని గుర్తు చేశారు. తప్పనిసరిగా ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పీ.సీ.పీ. ఎన్ .డీ.టీ ఆక్ట్ ప్రకారం ముందుగా పర్మిషన్ తీసుకావాలన్నారు. దానికి సంబంధించిన గైనకాలజిస్ట్, రేడియాలజిస్టులు మాత్రమే గర్భములో ఉన్న పిండం యొక్క స్థితిని తెలుసుకొని, సమస్యలు ఉంటే సరిచేయడానికి మాత్రమే ఉపయోగించాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి భృణహత్యలు చేసినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అంగీకరించి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు శిక్షకు అర్హులన్నారు. వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖను రెవెన్యూ శాఖను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఐ. ప్రకాష్, ఎం సి హెచ్ డాక్టర్ విజయ్ కుమార్, ఎస్ ఓ విజయలక్ష్మి, సి హెచ్ ఓ లీల, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత పాల్గొన్నారు.



## దళిత యువకుడిపై అల్లరి మూక దాడి

నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని గాంధీ విగ్రహం సమీపంలో గత మంగళవారం ముస్లిం అనే దళిత యువకుడిపై ముగ్గురు ముస్లిం వ్యక్తులు దాడి చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం ముఖేష్ అన్న యువకుడు బైక్ పై వెళుతుండగా అతని ఎదురుగా మరొక బైక్ పై ముస్లిం వ్యక్తులు హబీబ్ అషు శెట్టి అనే ముగ్గురు వ్యక్తులు ఒకే బైక్ పై ఎదురుగా వచ్చి డాష్ ఇవ్వబోయారు ప్రమాదం నుండి బైక్ ని తప్పించుకున చూసుకుని డ్రైవింగ్ చేయండి అని చెప్పడంతో మాకు చెప్పడానికి నువ్వు ఎవర్రా మాదిగ లంజా కొడకా అంటూ ఈ ముగ్గురు వ్యక్తులు ముఖేష్ పై దాడికి పాల్పడినట్లు బాధితులు చెబుతున్నారు. ముఖేష్ ను రోడ్డుపై పడేసి చాతి భాగంపై లేవకుండా కూర్చున్నారని ఒకరు గొంతును నులుముతూ మరో ఇద్దరు తన చేతి పై కాలితో దాంతో పక్కనే ఉన్న బండరాయితో మోచేతిపై బలంగా కొట్టారని బాధితుడు వాపోయాడు. దెబ్బలు తింటున్న ముఖేష్ నేను పోలీసు స్టేషన్లో కంప్లైంట్ చేస్తా నన్ను విడిచి పెట్టండి అంటూ వేడుకోగా పోలీస్ స్టేషన్ మాకేమి కొత్త కాదు ఎవరికి ఫోన్ చేయాలో చెప్పు అంటూ ఎద్దేవా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఈ ముగ్గురు వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇద్దామని బాధ్యత కుటుంబ సభ్యులు వల్ల అసలు పిటిషన్ తీసుకోలేదని ఉదయం 10 గంటలకు దరఖాస్తు రాసుకొని పోలీస్ స్టేషన్కు వెళ్లగా సాయంత్రం నాలుగు అయినా కూడా పిటిషన్ తీసుకోలేదని పలుమార్లు దరఖాస్తు ను మార్చి మార్చి ఎస్ఐ రవికుమార్ రాయమన్నాడని రవికుమార్ దగ్గర మాకు న్యాయం జరుగుతుందని నమ్మకం లేక ఏసీపీని ఆశ్రయించమని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.



## ఉప్పరపల్లి సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి కుటుంబాన్ని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న శనివారం పరామర్శించారు. సర్పంచ్ అత్త చిలపాక పోషమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గ్రామానికి చేరుకొని మృతి పట్ల విచార వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ చింతకింది వంశీ, గ్రామ పార్టీ అదక్షులు అందే వెంకట్రాములు, గ్రామ ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి. వార్డ్ మెంబర్ నవీండ్ల.అనిల్ సీనియర్ నాయకులు ఉడుగుల సాంబయ్య వట్టే మధుకర్, ఎండీ షరీప్, ఎండీ యాకుబ్,కాసాని కుమార్.చిలపాక బాబు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ జాగృతిలో చేరిన అనిల్‌కుమార్

నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



యువ నాయకుడు మహబూబాద్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ తన అనుచరుతో కలిసి భారీ సంఖ్యలో తెలంగాణ జాగృతిలోకి చేరారు. అనిల్ నాయక్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా మనమందరం సమిష్టి కృషితో నర్సంపేట సెగ్మెంట్లో ఉండే యువకులు మహిళలు సంఘటితం అవ్వాల్సిన తరుణం ఆసన్నమైందని ఆకాంక్షించారు. రాబోయే రోజులలో తెలంగాణలో మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రిని కవిత అక్కని యువత యొక్క ఆర్థిక రాజకీయ సామాజిక స్థితిగతులను పెంపొందించుకుందామన్నారు. నర్సంపేట సెగ్మెంట్లో ఉండే సమస్యల మీద నిరంతరం తెలంగాణ జాగృతి ద్వారా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆరు జిల్లాలకు చెందిన జాగృతి నాయకులతోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, అధికార ప్రతినిధి శ్రీకాంత్, రాష్ట్ర మహిళా అధ్యక్షులు మాధవి, అనిల్ నాయక్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మన అస్థిత్వానికి మాతృభాష పునాది

నర్సంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మన సంస్కృతి సంప్రదాయాలకు, అస్థిత్వానికి మాతృబాష పునాధి అని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. శనివారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణంలోని బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించిన బాషా దినోత్సవ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు, సభాధ్యక్షులు సారయ్య పిలుపు మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్, డిప్యూటి కలెక్టర్ వైవి గణేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాతృభాషలో పట్టు సాధించడం ద్వారానే సృజనాత్మకత మెరుగుపడుతుందని ఇంగ్లీష్ భాష ఉపాధి కోసం నేర్చుకోవచ్చు,కానీ తెలుగు భాష మన జీవితం,సంస్కృతి కోసం నేర్చుకోవాలని,తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుపుతూ తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చైర్పర్సన్,అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు,డిగ్రీ కాలేజీ ప్రధాన ఉపాధ్యాయులు,బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రన్‌ఫర్ జీసస్

నెక్కొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నెక్కొండలో సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో చేపట్టిన రన్ ఫార్ జీసస్ కార్యక్రమాన్ని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి,



నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చ్ పాస్టర్ సంపత్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, జవ్వాజి మాణిక్యం, వెంకన్న, భాస్కర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గారెపల్లి గొల్లవాడలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**ముమ్మరంగా గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం**

**85 పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడి**

**పశువులకు టీకాలు వేయించాలి**

**అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి**

కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గారెపల్లి గొల్లవాడలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని చేపట్టి, 85 పశువులకు (75 గేదెలు, 10 ఆవులు) టీకాలు వేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, పికార్నో వైరస్ వల్ల సోకే ఈ అంటువ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించి, తప్పనిసరిగా టీకాలు వేయించుకుని భారత్ పశుధన్ యాప్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు డాక్టర్ జి.రమేష్ డాక్టర్ ధీరజ్, తుంగల రాజశేఖర్,వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల విద్యాభివృద్ధి కోసం అంగన్వాడీల కీలకపాత్ర

**మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్**

**అంగన్వాడి కేంద్రంలో అన్నప్రసన్న, కార్యక్రమం**

మహాదేవపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మహాదేవపూర్ గ్రామంలో శనివారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా అన్నప్రసన్న కార్యక్రమం మరియు యూనిఫామ్‌ల పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు స్వయంగా అన్నప్రసన్న చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనాబాను మాట్లాడుతూ..చిన్నారుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో పిల్లలకు పోషకాహారం, విద్య మరియు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఉపసర్పంచ్ శ్రీజ, వార్డ్ సభ్యులు గడ్డం స్వామి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాకుల వెంకటేశ్వర స్వామి పారువేట జాతరకు ఏర్పాట్లు

మరిపెడ,ఏప్రిల్4,ప్రభాతవార్త:

మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి పారువేట ఉత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను అమర్చే పనులను సిబ్బంది వేగవంతం చేశారు. ఈ పనులను చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి ప్రత్యేక్షంగా పరిశీలించారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ అన్ని మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ వెంట అలువాల ఉపేందర్, గంధసిరి బిక్షపతి తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలికపై వేధింపులు

**నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు**

**ఎస్సై పోచంపల్లి సతీష్**

చిట్యాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక ను వేధింపులకు గురి చేసిన నిందితుడిని అరెస్టు చేసి ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోలంపల్లి సతీష్ తెలిపారు. ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన బాణాల రాకేష్ అనే యువకుడు ప్రేమ పేరుతో వేధిస్తూ, సోషల్ మీడియాలో పోస్టులు పెడతానని బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడని మైనర్ బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా భూపాలపల్లి జిల్లా సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు. మైనర్ బాలికలపై వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

# పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర

బయ్యారం,ఏప్రిల్4,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కుట్రలు చేయడం సరికాదని, ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరైంది కాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల పీజు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.

# ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం

బయ్యారం,ఏప్రిల్4,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని గాంధీసెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామిలపై ఆమె మట్లాడినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఉద్యమకారులకు జరిగిన అన్యాయం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడిదేల వీరభద్రం, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, జానీ, దస్తగిరి, సోమిరెడ్డి, చారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# విద్యార్థినీలు క్రమశిక్షణతో చదవాలి

**ఎస్సై పోచంపల్లి సతీష్**

చిట్యాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



విద్యార్థినీలు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్సై పోచంపల్లి సతీష్ కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు సైబర్ నేరాల పట్ల శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై పోచంపల్లి సతీష్ హాజరై మాట్లాడారు. విద్యార్థినీలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరాదని తెలిపారు గుర్తు తెలియని వ్యక్తుల తో పరిచయాలు ప్రమాదకరమని, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల పట్ల ప్రమాదంగా ఉండాలని తెలిపారు గుర్తు తెలియని వ్యక్తులు వేధింపులకు గురి చేస్తే షీ టీం, 100 కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. విద్యార్థినీలు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అన్నారు . కార్యక్రమంలో ఎస్సై 2 హేమలత, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# బాగున్నావా.......అమ్మ

**కుమారులు పట్టించుకోవడం లేదని ఎస్.ఐ కి పిర్యాదు**

**కొడుకులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్.ఐ**

మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 04:



కన్నా కొడుకులు తనను పట్టించుకోకుండా పిడికెడు అన్న పెట్టడంకుండా గోసపెడుతున్నారని మొగుళ్లపల్లి మండలంలోని బంగ్లపల్లి గ్రామానికి చెందినా రాజమ్మ ఎస్.ఐ సురేష్ కి తన బాధాను వేల్లబోసుకుంది. శనివారం మధ్యానం పోలిస్ స్టేషన్ కి వచ్చిన వృద్దురాలీని చుసిన ఎస్.ఐ సురేష్ అప్యాంగా పలకరించి వివరాలు కనుకొని వెంటనే తమ కుమారులని పోలిస్ స్టేషన్ కి పిలిపించి మిమ్మల్ని పెంచి పెద్ద చేసిన తల్లిని రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసం కాదని హెచ్చరించారు.తల్లిదండ్రులను పోషించకపోవడం చట్టపరంగా నేరమని, కనీస అవసరాలు తీర్చకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. వెంటనే స్పందించిన కుమారులు భోజనం, ఇతర అవసరాల్లో ఎటువంటి లోటు రాకుండా చూస్తాం అని తెలిపారు.ఆ దృశ్యం చూసిన వారందరూ ఎస్.ఐ ముప్పు సురేష్ మనస్ఫూర్తిగా అభినందిచారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నగూడూరు,ఏప్రిల్4,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన ముత్యం వెంకటేశ్వర్లు సతీమణి ముత్యం సుజాత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత పరామర్శించారు. ఆమె వెంట సర్పంచ్ అయూబ్‌పాషా, కొమురెల్లి, యాకన్న, వెంకన్న, శివయ్య, రమేష్, నరేష్, రఘు, కౌశిక్, పండు, జోసెఫ్, ఇలియాజ్ పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని బాలాజిగార్డెన్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ స్నేహశబరీష్‌తో కలసి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. మహబూబాబాద్



నియోజకవర్గంలోని 92మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సన్నబియ్యం పథకం ద్వారా ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు కలిపి జిల్లాలోని 558రేషన్ షాపుల ద్వారా 2,77,973లబ్ధిదారులకు 15,734,361 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, పట్టణ, స్థాయిలలో గ్రామ సభలు నిర్వహించి షెడ్యుల్లు ప్రకారం రైతుల సంక్షేమం పేద ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్నరకం బోనస్, చేయూత పెన్షన్లు, 200యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ తదితర అనేక పథకాలు ప్రవేశపెట్టి నిధులు కేటాయిస్తూ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సంబంధిత సర్పంచ్‌లు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిఘా నేత్రాల నీడలో గ్రామాలు ఉండాలి

చిన్నగూడూరు,ఏప్రిల్4,ప్రభాతవార్త:



మండలంలోని గుండంరాజుపల్లిలో శనివారం గ్రామ సర్పంచ్ గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమలాకర్ మాట్లాడుతూ గ్రామ సురక్షితానికి సీసీ కెమెరాలు అవసరమని యువత పెడదారి పడకుండా కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్సై ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నిఘా నేత్రాల నీడలో గ్రామాలు ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్, పాలక మండలికి పోలీస్ శాఖ తరుపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సునితమురళీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బిక్కునాయక్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యువకునిపై ఫోక్సోకేసు నమోదు

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్ క్రైమ్,ఏప్రిల్4,ప్రభాతవార్త: ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి మైనర్ బాలికను లోబర్చుకొని అత్యాచారం చేసిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం సీఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని నర్సింహులపేట మండలకేంద్రానికి చెందిన చిలుకబత్తిని రంజిత్ తండ్రి వెంకన్న అనే యువకుడు 15సంవత్సరాల మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి శారీరకంగా లోబర్చుకున్నాడు. గత సోమవారం మహబూబాబాద్‌కు వచ్చిన బాలికను బైక్‌పై ఎక్కించుకొని వెళ్లిపోయాడు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టి నిందితున్ని అరెస్ట్ చేసి ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు.





## చలివేంద్రం ఏర్పాటు

మరిపెడ,ఏప్రిల్4,ప్రభాతవార్త: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని మర్రిగూడెం బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా వేసవిలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులు, ప్రయాణికులకు త్రాగునీరు అందించేందుకు చలివేంద్రాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమన్న, షరీఫ్, రవి, ఉష, గంధసిరి ఉపేంద్ర, ఉపేంద్ర, కవిత, సమ్మక్క, సావిత్రి, ప్రమీల, జయమ్మ, కైరుంబి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్4,ప్రభాతవార్త: ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముబిన్ అహ్మద్ కోరారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పొలెపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వం ఇప్పటి వరకు పాత పెన్షన్ సాధన గురించి మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. డిఏ బకాయిలు, సిపిఎస్ ఉద్యోగులకు ఏకకాలంలో చెల్లించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ నుండి పురుడుపోసుకుందని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని న్యాయశాఖలలో జరుగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆయా సంఘాలు పూర్తి మద్దతు తెలిపినట్లు తెలిపారు. ఎం.డి ఫిరోజ్, నాగముని, ఆవునూరి రవి, రఫిక్, నాగరాజు, రవీందర్, సత్యనారాయణ, సిద్దార్థ్, రాంజినాయక్, రమేష్, తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, న్యాయశాఖ ఉద్యోగులు, మున్సిపల్ సెంట్రల్‌ఫోరం సెక్రటరీ సింగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## శ్రీరాం సాగర్ నీటిని పాకాల యేటికి విడుదల చేయాలి

**-ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలి**

**-సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న**

గార్ల,ఏప్రిల్4,ప్రభాతవార్త:



గార్ల మండలంలోని పాకాల యేటికి శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న కోరారు. శనివారం పాకాల యేటిని సందర్శించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత రైతాంగంపై రాష్ట్ర ప్రభుత్వ సవతితల్లి ప్రేమ వీడాలన్నారు. శ్రీరాంసాగర్ నీరు పాకాల యేటికి వస్తాయని ఆశతో రైతులందరు యాసంగి పంటలు వేశారని తీరా చూస్తే ఇప్పటి వరకు నీటిని విడుదల చేయకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదని, పంట చేతికొచ్చే సమయంలో నీటి సదుపాయం లేకుండా పెట్టిన పెట్టుబడి మొత్తం నేలపాలు అవుతుందని రైతులు ఆందేశనలో ఉన్నారని తక్షణమే నీటిని విడుదల చేయాలని లేనియెడల పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని అన్నారు. మాగం లోకేష్, కట్టెబోయిన పిచ్చయ్య, ఇరుగు వెంకటేష్, రాంబాబు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీ

బయ్యారం,ఏప్రిల్4,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది. బయ్యారం మండలంలో 29మంది కార్యదర్శులను కలెక్టర్ స్నేహశబరీష్ బదిలీ చేయగా 26మందికి పోస్టింగ్‌లు ఇచ్చినట్లు సమాచారం. ఒకే చోట మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్నవారు, సొంత మండలంలో పనిచేస్తున్న వారికి బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. బయ్యారం మండల వ్యాప్తంగా కొత్తగా పోస్టింగులు తీసుకున్న కార్యదర్శుల వివరాలు ఇలా ఉన్నాయి.. బయ్యారం పంచాయతీకి కొట్లూరి రాంబాబు, సింగారం గ్రామానికి రమాదేవి, బాలాజీపేట శ్రీనివాస్, నామాలపాడుకు బండారి సునిత, వెంకట్రాంపురం బానోత్ సతీష్, వెంకటాపురం భూక్య కోటేష్, జగత్రావుపేట వెంకటేశ్వర్లు, గురిమెల్లా భవాని, నారాయణపురం నగేష్, కొత్తపేట రఘువీర్, నర్సాతండా కుటుంబరావు, కంబాలపల్లి జగన్, ఉప్పలపాడు ఇమామ్‌పాషా, మొట్లతిమ్మాపురం ఉపేందర్ యాదవ్, కోయగూడెం మౌనిక, బాల్యాతండా సారంగి వీరన్న, రామచంద్ర పురం అన్వర్‌పాషా, కచనపల్లి శేఖర్ పాపాని, గౌరారం సలీంపాషా, మిర్యాలపెంట సహదేవరాజు, సంతులాల్‌పోడు తండ అజయ్, కొత్తగూడెం సుధాకర్, జగ్గుతండ శ్రీహరి, కస్తూరినగరం భూలక్ష్మి, అల్లిగూడెం యాకుబ్‌పాషా, మిగిలిన పంచాయతీలకు కోటగడ్డ, ఇసుకమేడి, చర్లపల్లి పంచాయతీలకు కొత్త కార్యదర్శులకు ఇంచార్జ్ కేటాయించాలని ఉత్తర్వులలో పెర్కొన్నట్లు సమాచారం. అదేవిధంగా బదిలీ అయిన పంచాయతీ సెక్రటరీలు వెంటనే వెంటనే రిలీవ్ కావాలని కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం.



## ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ విక్రయిస్తే చర్యలు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

నర్సింహులపేట,ఏప్రిల్04 ప్రభాతవార్త:

ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ గడ్డి మందును విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పలు దుకాణాలతో పాటు జయపురం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణాలలోని సరుకు, నిల్వ, అమ్మకాల రిజిష్టర్ లను పరిశీలించి పిఓఎస్ మిషన్లో ఉన్న స్టాక్ ల తేడాలను గమనించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ గడ్డి మందును ఎవరు ఉపయోగించవద్దని, విక్రయించవద్దని సూచించారు. దాని వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. జిల్లాలో నిల్వ మరియు వినియోగం నిషేధించబడినందున విక్రయించినా వినియోగించినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా సాగవుతున్న మొక్కజొన్న పొలాన్ని పరిశీలించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి తక్కువ ఖర్చుతో దిగుబడులు పొందవచ్చునన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు వల్ల తెలంగాణ ప్రభుత్వం నుంచి రాయితీలను వివరించారు. ఈ కార్యక్రమం ఆమె వెంట స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్, డీలర్లు, రైతులు బోజ్యా, శ్రీను తదితరులు ఉన్నారు.



## మొక్కజొన్న చేనులో పని చేస్తుండగా వడదెబ్బతో వృద్ధుడి ఆకస్మిక మరణం

**ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యుల వేడుకోలు**

ఇనుగుర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాల్పులు ఓ నిరుపేద కూలీ ప్రాణాలను బలితీసుకున్నాయి. ఉపాధి కోసం వ్యవసాయ పనులకు వెళ్లిన ఓ వృద్ధుడు వడదెబ్బకు గురై ఆకస్మికంగా మృతి చెందిన విషాద ఘటన ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... చిన్న ముప్పారం గ్రామానికి చెందిన ధర్మపురి కృష్ణమోహన్ (60) అనే దళిత వృద్ధుడు దినసరి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇందులో భాగంగా రోజువారీ ఉపాధి నిమిత్తం గ్రామ శివారులోని ఓ మొక్కజొన్న చేనులో పనికి వెళ్లాడు. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడం, వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పని చేస్తున్న కృష్ణమోహన్ వడదెబ్బకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే



గమనించిన కుటుంబ సభ్యులు, తోటి కూలీలు ఆయనను హుటాహుటిన ఇంటికి తీసుకొచ్చారు. స్థానిక ఆర్ఎంపీ వైద్యుడిని పిలిపించి చూపించగా, ఆయనను పరీక్షి ంచిన వైద్యుడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. అప్పటివరకు తమతో పాటే పని చేసిన వ్యక్తి విగతజీవిగా మారడంతో తోటి కూలీలు కన్నీరుమున్నీరుగా విలపించారు. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న కృష్ణమోహన్ మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. నిత్యం కూలి పనులు చేసుకుంటే తప్ప పూటగడవని దుస్థితిలో ఉన్న తమను, రాష్ట్ర ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి మున్నూరు కాపు సంఘం ఆర్థిక సాయం

ఇనుగుర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం సభ్యుడు మట్టపల్లి మధు ఇటీవలే అనారోగ్యంతో అకాల మరణం చెందగా.. అతని మృతి పట్ల మున్నీరుగా కాపు సంక్షేమ సంఘం ఇనుగుర్తి మండల బాధ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం నాడు బాధిత కుటుంబానికి అండగా తమ వంతు బాధ్యతగా రూ. 5,000/ ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘం అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్ బాబు, కోశాధికారి ఆది చందు ల ఆధ్వర్యంలో సంఘ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వారి పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పి ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం కమిటీ సభ్యులు, అయ్యగారిపెల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, మామిడి అశోక్, బొర్ర శ్రీనివాస్, బొల్లం చంద్రయ్య, కామినేని బాలరాజు, గుండ్ల వెంకన్న, కొణతం నరేందర్, మలిశెట్టి రవి, బండి శ్రీనివాస్, మట్టపల్లి అశోక్, సుంకరి శివ, కొణతం ప్రభాకర్, కొంతం వెంకన్న, మట్టపెల్లి అనిల్ తో పాటు మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలోనే నిరుపేదలకు నిజమైన సంక్షేమం

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్**

ఇనుగుర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ప్రజా పాలనలోనే అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ మురళీ నాయక్ స్పష్టం చేశారు. శనివారం నాడు జిల్లా కేంద్రంలో ప్రభుత్వం తరఫున మంజూరైన కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే.. పలువురు లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగానే, ఇనుగుర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ సమక్షంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే, సర్పంచ్ లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ఖిప్రజాపాలనఖి పేరుతో పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా పథకాలు చేరవేస్తూ, నిరుపేదల కష్టాలను తీర్చడమే లక్ష ్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) బషీర్ తో పాటు కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.






## మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

ఏప్రిల్ 04 హనుమకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలనీ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. శనివారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం హైదరాబాద్ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, బీఎల్వోఓ, బూతు ఏజంట్లు తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, చాహత్ బాజ్‌పాయ్ పాల్గొని వివరాలు తెలియజేస్తూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ సుమారు 65 శాతం పూర్తయిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రక్రియ వేగవంతానికి బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాను అందజేయాలని కోరగా, ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నుండి మాత్రమే జాబితా అందినట్లు ఆమె తెలిపారు. మిగతా రాజకీయ పార్టీలు కూడా తమ బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాను త్వరగా అందజేయాలని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీసీలో పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, విజయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ అవేర్నెస్ లో భాగంగా పిల్లలకు పోలీస్ స్టేషన్ పై అవగాహన

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 4

పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ కొండూరు పాఠశాల విద్యార్థుల విద్యార్థులను సాంఘిక శాస్త్ర ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా హెచ్ఎం పద్మలత గారి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ రాయపర్తి ని సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులను కలిసి పోలీస్ స్టేషన్ పనిచేసే విధానం కేసుల వివరాలు ఎఫ్ ఐ ఆర్ చార్జిషీట్ తదితర వివరాలను పోలీస్ అధికారులు చక్కగా వివరించారు ఎస్ఐ గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని చెడు వ్యసనాలకు లోను కావద్దని చక్కగా స్టడీస్ పై దృష్టి పెట్టాలని ఏదైనా ఇబ్బందులు ఎదురైతే 100 నెంబర్ కి కాల్ చేయవచ్చని సైబర్ నేరాలపై మరియు ఈ టీజింగ్ పై డ్రగ్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై, పోలీస్ అధికారులు, గ్రామ సర్పంచ్ యాకన్న మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కేసాజు సత్యనారాయణ మరియు ఫిజికల్ సైన్స్ టీచర్ కటకం రఘు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శభాష్...గౌడన్న

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

హెల్మెట్... హెల్మెట్... హెల్మెట్... జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసినా ఇటీవల పోలీసులు నిత్యం హోరెత్తిస్తున్న ప్రచార కార్యక్రమం. జిల్లా ఎస్పీ తీసుకున్న ప్రత్యేక కార్యాచరణ నేపథ్యంలో హెల్మెట్ ధారణ తప్పనిసరి అన్న నినాదంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని గ్రామాల్లో గత కొన్ని



రోజులుగా పలు కార్యక్రమాలతో అవగాహన కలిగిస్తున్న వ్యవహారం నిత్యం మనం గమనిస్తున్నదే. పోలీసులు చేస్తున్న ఈ ప్రయత్నానికి స్పందిస్తున్న ద్విచక్రవాహనదారులు కొత్తగా ఎవరు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తూ కనిపిస్తున్నా అది చూసి పోలీసులు ఆనందంతో పొంగిపోతున్నారు. వాహనదారుల్లో వస్తున్న చైతన్యాన్ని స్వాగతిస్తూ అభినందిస్తున్నారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకాల మేరకు గూడూరు సిఐ వినయ్‌కుమార్ నేతృత్వంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామాల్లో కూడా హెల్మెట్ ధారణ గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం గ్రామాల్లో పర్యట ిస్తున్న తరుణంలో శనివారం ఉదయం గూడూరు మండలంలోని గాజుల గట్టు గ్రామంలో ఓ గీతాకార్మికుడు కల్లుగీసేందుకు తన ద్విచక్రవాహనంపై వెళుతూ హెల్మెట్ ధరించి ఉండడాన్ని సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు గుర్తించారు. వెంటనే తమ వాహనాలను అక్కడ ఆపి దిగి వెళ్లి హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనంపై వెళుతున్న గీతాకార్మికుడితో మాట్లాడి అతడిని అభినందించారు. ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాద సమయంలో ప్రాణాపాయానికి దూరంగా ఉండాలని, అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. ద్విచక్రవాహనదారుల భద్రత గురించి పోలీసులు చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని పౌరులందరు స్వాగతించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## హుసేన్‌నాయక్‌కు జెఏసి వినతిపత్రం

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ సాధన జెఏసి ప్రతినిధులు జాతీయ



ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం ఓ వివాహ వేడుకకు హాజరైన హుసేన్‌నాయక్‌ను కలిసిన జెఏసి ప్రతినిధులు తమ విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందజేసారు. గతంలో సమితి, తాలుకా కేంద్రంగా ప్రస్తుం మండల కేంద్రంగా కొనసాగుతున్న గూడూరును అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా గుర్తించాలని వినతిపత్రంలో కోరారు. సబ్‌డివిజన్, డివిజన్ స్థాయి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్న గూడూరు కేంద్రంగా ప్రజలకు ప్రభుత్వ పాలనను అందిస్తున్నందని, ప్రజల ఆకాంక్ష మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గూడూరును అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ మెరెడ్డి సురేందర్‌తో పాటు పలువురు జెఏసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మత్తుపై మార్పు ఇంటి నుండే రావాలి

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

విద్యార్థులు, యువకులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వైపు తమ దృష్టి మరల్చకుండా ఉండాలంటే ఇంటి నుండే ఆ మార్పు రావాలని గూడూరు సిఐ వర్స్ వినయ్‌కుమార్ అభిప్రాయపడ్డారు.



తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ చెడు వైపు వారు ఆకర్షితులు కాకుండా చూస్తే ఆ చైతన్యం ఇంటి నుండే ప్రారంభమై గ్రామం, మండలం, జిల్లాకు విస్తరిస్తుందని అన్నారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ గూడూరులోని సర్కిల్ కార్యాలయంలో శనివారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి పరిచయ కార్యక్రమంలో మాట్లాడారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలనే దృఢ సంకల్పంతో జిల్లా ఎస్పీ శబరీష్ చేపట్టిన కార్యాచరణను పోలీసులు అంతే పట్టుదలతో అమలు చేసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు. ఇప్పటికే దీనిపై తమ నిఘా కొనసాగుతున్నదన్నారు. అదేవిధంగా శాంతిభద్రతలు కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏ సమస్య ఉన్నా అది పెద్దది కాకముందే పరిష్కరించుకునే దిశగా గ్రామాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిన తర్వాత జరిగే పరిణామాలతో నష్టపోయే కన్నా ముందు జాగ్రత్త ఎంతో మేలన్నారు. దీనిని ప్రజలందరు గమనించాలన్నారు. గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తుల సంచారాన్ని గమనించిన వెంటనే పౌరులు అప్రమత్తమై డయల్ 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. నేరాల నియంత్రణ లక్ష్యంతో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని కోరారు. రోడ్డు భద్రత పాటించి సురక్షిత ప్రయాణాలు కొనసాగించాలని, క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిఐ ని కలిసిన ఏ టీ ఎఫ్ నాయకులు

*కొత్తగూడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

గూడూరు సిఐ గా నూతన బాధ్యత లు చేపట్టిన వినయ్ కుమార్ ను తుడుందెబ్బ, ఏటీఎఫ్ నాయకులు కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు సర్కిల్ లో ప్రజల సమస్యలు, నిరుద్యోగ యువత పట్ల ఆసక్తి చూపాలని ఇంకా పలు సమస్య లు పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిద్దబోయిన బిక్షం, గట్టి సమ్మయ్య, ఆదివాసీ ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు దనసరి లక్ష్మీప్రసాద్, వజ్జ జయందర్ పాల్గొన్నారు.







## ఏకీకరణ సమావేశం విజయవంతం చేయాలి

*కొత్తగూడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) లో గత కొన్నేళ్లుగా ఏర్పడ్డ అనిశ్చితిని రూపు మాపడం కోసం ఈ నెల 5న మంచిర్యాలలోని మార్ఖ్స్ భవన్లో నిర్వహిస్తున్న సమావేశం కు రాష్ట్ర నాయకత్వం అంతా హాజరు కావాలని జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, అధ్యక్షులు వట్టం ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి లు కోరారు. ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమాలు చేసేందుకు సంసిద్ధం కాల్సిన తరుణం ఆసన్నమైందని, అంతా ఒకే తాటి పైకి వచ్చి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ను రూపొందించుకొని పోరాటాలు చేసేందుకు తుడుందెబ్బ ఏకీకరణ సమావేశం నిర్వహించడం జరుగుతున్నదన్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

*కొత్తగూడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*



మండలంలోని కొత్తపల్లి, పోగుల్లపల్లి రహదారిపై రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడంతో గూడూరుకు చెందిన పెనుక వినోదు (35) కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి సాధిరెడ్డిపల్లికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. 108 సిబ్బంది పైలట్ గోవర్దన్, ఈ ఎం టీ రాంబాబు క్షతగాత్రుడిని వెంటనే నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.

## వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ దోహదం

*కేసముద్రం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందని ఎన్ఎస్ఎస్ మాజీ డిపిఓ సత్యనారాయణ అన్నారు. శనివారం కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడో రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా వారిని వివిధ కోణాల్లో తీర్చిదిద్దేందుకు ఎన్ఎస్ఎస్ దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు టెక్నాలజీ లోను మంచిని మాత్రమే స్వీకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ దేవేంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుండి తమ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ జి.రమేష్ బాబు మాట్లాడుతూ ఈనెల 10 వరకు తాము గ్రామంలో నిర్వహించబోయే వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ భాషా, గ్రామ యూత్ ఉదయ్, బండారి నరేష్, గంగిశెట్టి రవి, అధ్యాపకులు మైసయ్య, యాదగిరి, ప్రవీణ్, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది తోపాటు కళాకారుడు ఎం.భరత్ పాల్గొన్నారు.




## ఆదివాసీ నియోజకవర్గంగా ప్రకటించాలి

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గూడూరును ఆదివాసీ అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు గోపన్న డిమాండ్ చేసారు. గూడూరులోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త నియోజకవర్గాల ఏర్పాటు పేరుతో బూర్జువా పాలక పార్టీలు లబ్ధిపొందేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయన్నారు. ఇలాంటి తరుణంలో న్యాయబద్ధంగా నియోజకవర్గాల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరగాలన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలైన గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల, కేసముద్రం మండలాలను కలిపి గూడూరు కేంద్రంగా ఆదివాసీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆదివాసీ నియోజకవర్గ సాధన దిశగా ఆదివాసీలు ఉద్యమాలు కొనసాగించాలని కోరారు. గూడూరులో ఏర్పాటైన నియోజకవర్గ సాధన జెఏసి ఇటీవల నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా న్యూడెమోక్రసీపార్టీ పక్షాన ఇదే అంశాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జోగ రణధీర్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ల బదిలీలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు తహసిల్దార్లను బదిలీ చేసిన కలెక్టర్**

**ట్రాన్స్‌ఫర్స్ బ్యాన్ ఉండటంతో డిప్యూటేషన్‌లో పోస్టింగ్‌లు**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 4ః

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు తహసిల్దార్లను కలెక్టర్ రాహుల్‌శర్మ బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ బ్యాన్ ఉండటంతో కలెక్టర్ డిప్యూటేషన్ పద్దతిలో తహసిల్దార్లకు పోస్టింగ్‌లు ఇచ్చారు. ప్రధానంగా భూపాలపల్లి డివిజన్‌కు సంబంధించిన మండలాలకు చెందిన తహసిల్దార్లను డిప్యూటేషన్ పద్దతిలో పోస్టింగ్ కల్పించారు. గోరికొత్తపల్లి తహసిల్దార్ లక్ష్మీ రాజయ్యను భూపాలపల్లికి, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులును కలెక్టరేట్‌కు, కలెక్టరేట్ సూపరిటెండెంట్ హేమాను గోరికొత్తపల్లి, టేకుమట్ల తహసిల్దార్ విజయలక్ష్మీని కాటారం సబ్‌కలెక్టర్ కార్యాలయం, గణపురం తహిసిల్దార్ సత్యనారాయణ స్వామిని మహాదేవ్‌పూర్ మండలంకు ఆ మండల తహసిల్దార్ రామారావును కలెక్టరేట్‌కు డిప్యూటేషన్ కల్పించారు. కలెక్టరేట్‌లో వెయిటింగ్‌లో ఉన్న రాజేశ్వర్‌రావును పలిమెల, వసంతరావును చిట్యాల, స్వరూపరాణిని టేకుమట్ల, రాజేశ్వర్‌రావును గణపురం మండల తహసిల్దార్‌గా అవకాశం కల్పించారు. పలిమెల, చిట్యాల మండలాల ఇంచార్జ్ తహసిలార్లుగా పనిచేసిన డిటీలు అనిల్, ఇమామ్‌బాబాషేక్‌లను పలిమెల, మహాముత్తారం మండలాల డిటీలుగా స్థానం కల్పించారు. మహాముత్తారం డిటీ సందీప్‌ను మల్హార్‌రావు డిటీగా డిప్యూటేషన్ ఇచ్చారు. కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న 22 నెలల తరువాత జిల్లాలో తహసిల్దార్లకు స్థానచలనం కలగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. కలెక్టరేట్ ఏవో మురళి మార్చి నెలలో పదవి విరమణ చేయడంతో భూపాలపల్లి తహసిల్దార్‌గా పనిచేసిన శ్రీనివాసులును అనుభవం దృష్ట్యా ఏవోగా నియమించే అవకాశం ఉందని కలెక్టరేట్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## ప్రభుత్వ మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఏప్రిల్4,ప్రభాతవార్త:



ప్రభుత్వ మద్దతుధరతో మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటిలోని వ్యవసాయ మార్కెట్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మార్కెట్ అధికారులు, రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో జిల్లాలో 1ఒక లక్ష 30వేల ఏకరాల్లో మొక్కజోన్న పంట సాగు జరిగిందని, సుమారు లక్ష ఎకరాల మొక్కలు కొనుగోలుకు వస్తున్నాయని, రైతులకు మార్కెట్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల చేపట్టాలన్నారు. మొక్కజోన్నలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రూ.2400మద్దతు ధర చెల్లించాలని, రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఈ నామ్ విదానం ద్వారా కొనుగోలు చేయాలన్నారు. మార్కెట్‌లో అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మార్కెట్‌లో అంతర్గత సౌకర్యాలను అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, మార్కెటింగ్‌శాఖ డిఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, వైస్ చైర్మన్ మదన్‌గోపాల్‌లోయ, మార్కెట్ సెక్రటరీ సుజన్‌బాబు, ఏడిఏ శ్రీనివాసరావు, ఏవో తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మహాత్మా జ్యోతి బా పూలే పాఠశాల తనిఖీ

**- విద్యార్థులతో కలెక్టర్ రాహుల్ శర్మ ముఖాముఖి**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

గణపురం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ అమలు, గ్యాస్ సరఫరా, సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. హలో స్టూడెంట్స్ ఎలా ఉన్నారు? పరీక్షలు ఎలా వ్రాస్తున్నారు? ఇప్పటికే 5 పరీక్షలు పూర్తయ్యాయి, ఇంకా రెండు పరీక్షలు మిగిలి ఉన్నాయి. మీరు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అంటూ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు సూచనలు చేస్తూ మంచిగా చదువుకోవాలి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఈ పాఠశాలలో మీది మొదటి బ్యాచ్ కాబట్టి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కలెక్టర్ బెస్ట్ విషెస్ తెలిపారు. ప్రహరీ, సిసి కెమెరాలు, డిజిటల్ తరగతులు, డైనింగ్ హాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర,డీఈఓ రాజేందర్, ఎస్ ఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు..



## పోలింగ్ బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్4,ప్రభాతవార్త:



రాజకీయ పార్టీల ద్వారా పోలింగ్ బూత్‌స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని రాష్ట్ర ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. బిఎల్‌వోలు స్థానిక నివాసి అయి ఉండాలని, వారికి కూడా అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పనులను వేగంగా పూర్తిచేయాలని, ప్రధానంగా ఫీల్డ్‌స్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఏఈఆర్ఓ, ఈఆర్ఓ స్థాయిలో ఐటీ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించి అందులోని అంశాలను తెలియజేయాలని సూచించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, తహశీల్దార్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:




స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం హైదరాబాద్ నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, బిఎల్వోఓ, బూతు ఏజంట్లు తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం జిల్లాలో 66.38 శాతం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలను సమగ్రంగా పునఃసమీక్షి ంచడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడానికి, అలాగే డూప్లికేట్ మరియు అనర్హ పేర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు తమ ఏజంట్లు ను నియమించాలని సూచించారు. ఫారం 6,7,8 త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తారని తెలిపారు.ప్రజలు తమ ఓటరు వివరాల్లో ఎటువంటి మార్పులు చేయాలన్నా, లేదా కొత్తగా నమోదు కావాలన్నా సంబంధిత ఫారమ్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.




### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్

## రెసిడెన్షియల్ పాఠశాల పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం గణపురం మండలం మైలారం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణం మ్యాపు ద్వారా సమీక్షి ంచిన కలెక్టర్, వచ్చే సంవత్సరం జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. పనుల నాణ్యతను కాపాడుతూ నిర్దేశించిన సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా, టిజిఈడబ్ల్యూఐడిసి అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షి స్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, టిజిఈ డబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్, కేఎంవి ప్రాజెక్టు సంస్థ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు..



## అనారోగ్యం పాలైన పలువురి నాయకులను పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి.

సూర్యాపేట, ఏప్రిల్ 04, ప్రభాతవార్త



ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి కాలు పిఆపరేషన్ చేయించుకుని బాలెంల గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి. అలాగే గత కొంతకాలంగా అనారోగ్యం, కారణంగా చివ్వేంల మండలం చందుపట్ల గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారినేని సుధీర్ రావు ల నివాసాలకు వెళ్లి ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, వారితో పాటుగా , బిఆర్ఎస్ పార్టీ, జిల్లా, మండల నాయకులు, ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మోత్కూర్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త



మోత్కూర్ మండలం దత్తప్ప గూడ గ్రామంలో అనారోగ్యంతో జినకల అంజయ్య మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏపీ ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్లయాదగిరి రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

## విశ్వాసుల రక్షణ విమోచనానికి ప్రతీక ఈస్టర్

పాస్టర్ : హరి బాబు

మాడుగులపల్లి, ఏప్రిల్ 04ప్రభాత వార్త



మరణం చివరిది కాదని, తదుపరి జీవితం ఉందనే నమ్మకాన్ని ఇచ్చేదే ఈస్టర్. ఈస్టర్ క్రైస్తవులు జరుపుకునే ముఖ్యమైన రోజు, యేసు సిలువ వేయబడిన 3రోజుల తర్వాత,అయన పునరుత్థానాన్ని జరుపు కుంటుంది. ఇది మరణం పై, జీవం సాధించిన దేవా ప్రమానం నెరవేరడానికి, విశ్వాసుల, రక్షణ, విమోచనానికి ప్రతీక ఈస్టర్. అని కల్వల పాలెం తెలుగు బాప్టిస్ట్ సంఘ కాపరి హరిబాబు తెలియ చేశారు.ఈస్టర్ రోజు గుడ్లు, కోడిపిల్లలు, కుందేళ్ళు, వంటి అనేక సంప్రదాయలకు కొత్త జీవితానికి ప్రతీకగా ఈస్టర్ నిలుస్తుందని అన్నారు.

## భూ సేకరణ ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలి

ఏప్రిల్ 04 హన్మకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బా పాయ్ అధికారులకు సూచించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల జారీ, తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో భూ సేకరణ ప్రక్రియలో భాగంగా పెగ్ మార్కింగ్ వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కూడా మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన వివిధ సర్టిఫికెట్ల జారీ లో పెండింగ్లో ఉంచవద్దని సూచించారు. అదేవిధంగా జన గణనకు సంబంధించి హౌస్ లిస్టింగ్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడంలో సహాయ సహకారాలను అందించాలని తహసీల్దారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో అందరం కలెక్టర్ రవి,హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులు, తహసీల్దారులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణి

ధర్మసాగర్, ఏప్రిల్ 4 (ప్రభాతావార్త):

ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం సిఎం రిలీఫ్ ఫండ్ (సహాయనిధి) చెక్కులను స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోమదేవరపల్లి గ్రామానికి చెందిన గోనెల వేణుకుమార్ మరియు పోలు మొగిలికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, అవసరంలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమదేవరపల్లి మాజీ సర్పంచులు తోట మంజుల, కిష్టయ్య, కుక్క సారయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలు మహేందర్, ఐదవ వార్డ్ సభ్యుడు బోడ కుమార్, పార్టీ నాయకులు పోలు చంద్రయ్య, పోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## టాలీవుడ్ డైరెక్టర్ గా భీంపల్లి యువకుడు బండ రమేష్..

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన బండ రమేష్ (రామ్ నందన్) టాలీవుడ్ లో డైరెక్టర్ గా ప్రసిద్ధి చెందారు. గత 15 సంవత్సరాల నుండి చిత్రసీమలో ప్రవేశం చేసి అగ్రశ్రేణి దర్శకుల దగ్గర అసోసియేట్ డైరెక్టర్ గా పనిచేసి తాజాగా ఒక అరబిక్ చిత్రానికి దర్శకత్వం వహించి శనివారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో తెలుగు నూతన చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.ప్రముఖ నటుడు దిగవంత డాక్టర్ శ్రీహరి కుమారుడు హీరోగా చేస్తున్న చిత్రానికి బండ రమేష్ దర్శకత్వం వహించనున్నారు. దానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు శనివారం హైదరాబాదులోని రామానాయుడు స్టూడియోలో వైభవంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ హీరో సాయిధరమ్ తేజ్ తో పాటు నాగబాబు కుమార్తె కొనిదల నిహారిక హాజరయ్యారు. దీనితో భీంపల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు.

## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

ఏప్రిల్ 04 హన్మకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ అధికారులకు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు.. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలాన్నారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను బాధ్యతలను డిఎంహెచ్ఓ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ లక్ష్మీ ్ర రమాకాంత్, ఏసీపీ నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్, డాక్టర్ మధుకర్ యాదవ్, డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ యాదవ్,, డెమో వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఆయుష్ డిపిఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

## రన్ ఫర్ జీసస్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ఏప్రిల్ 04, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం ఎంతగా దోహదపడుతుందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. శనివారం ప్రపంచ శాంతి, మానవాళి మనుగడ కోసం నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. వరంగల్ త్రీ నగరాల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత కలగలిపిన ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యం తీసుకువస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ సభ్యులు, యువత పాల్గొన్నారు

## గజ్వేల్ బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ

అడ్డగూడూరు, ఏప్రిల్ 04 (ప్రభాత వార్త):



గజ్వేల్‌లోని భారత్ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ మండల నాయకులు బాలెంల బాబుమహజన్ శనివారం రాత్రి పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో శాంతి, ప్రజాస్వామ్య విలువలు అత్యంత ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడి తీవ్ర ఆందోళన కలిగించే ఘటనగా అభివర్ణించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమే కాకుండా, రాజకీయ సంస్కృతికి మచ్చగా నిలుస్తుందని విమర్శించారు. రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ అవి హింసకు దారితీయడం అసహ్యకరమని ఆయన అన్నారు. చర్చలు, వాదనలు, ఎన్నికల ద్వారా అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రజాస్వామ్య మార్గమని, కానీ గుండాల దాడులు చేయడం ద్వారా భయాందోళనలు సృష్టించడం సరైంది కాదని తెలిపారు. ప్రత్యేకంగా మాజీ సీఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా నడిచిన తెలంగాణలో, గజ్వేల్ వంటి ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. ప్రజలు శాంతి భద్రతలను కోరుకుంటున్న సమయంలో ఇలాంటి సంఘటనలు అసహనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకుని, దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అన్ని రాజకీయ పార్టీలు హింసా రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. హింస కాదు ప్రజాస్వామ్యం మా మార్గం అని ఆయన స్పష్టం చేశారు.

## మనస్థాపంతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి దామెర

ఏప్రిల్ 4,ప్రభాత వార్త

ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన పోలు రాజు తండ్రి రాములు, వ:31 సం, ముదిరాజ్, కూలి అను అతనికి కొత్త వాడకు చెందిన కొత్తపెల్లి వానితో వివాహం కాగా ముగ్గురు పిల్లల సంతానం. అయితే గత సంవత్సరం నుండి రాజు భార్య వాణి సంసారానికి రాకపోవడంతో మనస్థాపం చెంది క్షనికావేశంలో గురువారం రోజు రాజు పురుగుల మందు తాగగా వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం సుమారు 07:00 గంటల సమయం లో మృతిచెందగా సమాచారం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ దగ్గరికి వెళ్లి మృతుడి తల్లి పోలు. రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాడే మోసిన దామెర ఎస్సై కొంక అశోక్..

నడికుడ,ఏప్రిల్ 04(ప్రభత వార్త):

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో నడి కూడా మండలం కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన కుమ్మరి అన్వేష్ యొక్క భార్య కుమ్మరి నీత, (23 ) అనారోగ్యంతో చనిపోగా సమాచారం అందుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ కంఠాత్మకూర్ గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోసి మంచి మనసు చాటుకున్నారు.